నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 9 మార్చి 2023



యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సమాయత్తం

- ఉమ్మడి జిల్లాలో 7.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా ప్రక్రియ
- 820 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు • ధాన్యం నిల్వకు గోదాములు సిద్ధం
- ప్రతి గింజ కొనుగోలుకు ఏర్పాట్లు: డీఎస్‌ఓ వనజాత

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సమాయత్తం అవుతున్నారు అధికారులు. రైతులు పండించిన ధాన్యాన్ని వంద శాతం కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. యాసంగి సీజన్‌లో ఎక్కువ మొత్తంలో దొడ్డురకం ధాన్యం దిగుబడులే వస్తాయి. మార్కెట్‌కు వచ్చే ధాన్యానంతా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల్ని పెట్టేందుకు సిద్ధం చేస్తున్నారు. కొనుగోళ్ల కోసం కేంద్రాలు, గోనె సంచులు, కొన్న ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గోదాముల్ని గుర్తిస్తున్నారు. యాసంగి సీజన్‌లో నీటి లభ్యత సంవృద్ధిగా ఉండడమే కాకుండా వాతావరణం అనుకూలించడం వల్ల వరి సాగు బాగా పెరిగింది. దిగుబడులు కూడా అధికంగా వచ్చే అవకాశమున్నందున పండిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు.

పెరిగిన వరిసాగు

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాలో వరి సాగు ఘననీయంగా పెరిగింది. కాళేశ్వరం జలాలతో పాటు సింగూరూ జలాలు సంవృద్ధిగా లభించడంతో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. మార్చి చివరి వారం నుంచే పంట చేతికొచ్చే అవకాశముంది. సంగారెడ్డి, ఆందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరుతో పాటు మెదక్ జిల్లాలో నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో వరి సాగు పెరిగింది. సంగారెడ్డి జిల్లాలో 2.07 లక్షల మెట్రిక్ టన్నుల దిగబడులను కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మెదక్ జ ల్లాలో కూడా 2.81 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ధాన్యం దిగబడుల్ని కొనుగోల చేయనున్నారు. సిద్దిపేట జిల్లాలో కూడా 2.85 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు రానున్నాయి. వీటిని పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.

కొనుగోలు కేంద్రాలు సంసిద్ధం

యాసంగీ ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కేంద్రాల గుర్తింపు, గోనె సంచులు, కాంటాలు, తార్పాలిన్లను సమకూర్చుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ద్వారా 209 కొనుగోలు కేంద్రాలు పెట్టనున్నారు. వీటిల్లో 2.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారు. మెదక్ జిల్లాలో 341 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కూడా 2.81 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసే అవకాశముంది. సిద్దిపేట జిల్లాలోనూ 277 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయనున్నారు. మూడు జిల్లాల్లో కలిపి 7.50 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారు. ధాన్యాన్ని తూకం వేసేందుకు అవసరమైన గోనె సంచుల్ని సమకూర్చుకోవాలని కలెక్టర్లు డీఆర్‌డీఓ, జిల్లా సివిల్ సప్లయ్ అధికారుల్ని ఆదేశించారు. పాత సంచులతో పాటు అదనంగా కావాల్సిన కొత్త బ్యాగ్‌ల కోసం ప్రతిపాదనలు పంపారు.

అన్ని కొనుగోలు కేంద్రాల్లో గోనెలతో పాటు అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ఉండేందుకు తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, ధాన్యం కాంటా వేసిన వెంటనే రవాణా చేసేందుకు ట్రాన్స్‌ఫోర్ట్ లారీలను సమకూర్చుకునే పనిలో ఉన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైస్ మిల్లులకు అలాట్ చేయడంతో అదనపు ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాముల్ని గుర్తిస్తున్నారు. మూడు జిల్లాల్లోనూ గోదాములెక్కడ ఉన్నాయో వాటిలో ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రోడ్లపై ధాన్యం పోయకుండా ప్రత్యామ్నాయం చూపేరా

ఖరీఫ్ మాదిరే యాసంగీ సీజన్‌లో కూడా ధాన్యం రాసుల్ని రోడ్ల వెంట ఆరబోసుకునే అవకాశముంది. ప్రతి సీజన్‌లోనూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసేందుకు కల్లాలు, ఖాళీ స్థలాల్లేకపోవడంతో జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులపై పోస్తున్నారు. గత సీజన్‌లో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ధాన్యం పోయడం వల్ల పలు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టమేర్పడింది. ఈ సీజన్‌లోనైనా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని రైతులు కోరుతున్నారు. ఈజీఎస్ కింద రైతులకు కల్లాలు కట్టించే స్కీం ఉంది. ఈ స్కీం కింద రైతులు తమ భూమిలో కల్లం ఏర్పాటు చేసుకుంటే ఈజీఎస్ కింద పనులు చేసి బిల్లులు చెల్లిస్తారు. అలా సిద్దిపేట జిల్లాలో కల్లాలు నిర్మించారు. ఈజీఎస్ నిధుల్ని కల్లాల కోసం వినియోగించడం సరైంది కాదని కేంద్రం కొర్రీలు పెట్టింది. సిద్దిపేట జిల్లాలో కట్టిన కల్లాల బిల్లుల సొమ్మును తిరిగి చెల్లించాలని కేంద్రం హుకుం జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లో చేపలు ఆరబోసేందుకు ఈజీఎస్ కింద నిధుల్ని వినియోస్తున్నారు. తెలంగాణలో మాత్రం కల్లాల కోసం వినియోగించడాన్ని కేంద్రం తప్పుపట్టడాన్ని రైతులు వ్యతిరేకిస్తున్నారు. తేమ లేకుండా ధాన్యం ఆరబోసేందుకు కల్లాలు కట్టించాలని రైతులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తం



రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత తెలిపారు. యాసంగీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో సంగారెడ్డి జిల్లా గత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. యాసంగీలో కూడా ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగనుందన్నారు.

– వనజాత, డీఎస్‌ఓ, సంగారెడ్డి



హెూలీ రోజు నీటమునిగి యువకుడి మృతి





నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని తుర్కపల్లి గ్రామంలో హోలీ పండుగ రోజున విషాదకర ఘటన జరిగింది. హోలీ తర్వాత స్నానం చేయడం కోసం కుంట వద్దకు వెళ్లిన ఓ యువకుడు.. నీట మునిగి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కపల్లి గ్రామానికి చెందిన మేదరి సంగన్న కుమారుడు అశోక్(32) మంగళవారం అందరితో కలిసి హోలీ ఆడుకున్నాడు. ఒంటినిండ రంగులు ఉండడంతో స్థానికంగా ఉన్న పెద్దమ్మ కుంటలో స్నానం చేయడానికి వెళ్లాడు. అయితే అతనికి ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందాడు. కాగా ఈ విషయం తెలియడంతో మంగళవారం సాయంత్రం మృతుని కుటుంబ సభ్యులు, సర్పంచ్ స్రవంతి పరమేష్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. బుధవారం ఈతగాళ్లు మృతదేహాన్ని వెలికితీశారు. మృతునిది పేద కుటుంబమని.. ప్రభుత్వమే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

మహిళల ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ జయలక్ష్మి



నవతెలంగాణ-పుల్కల్

మహిళల ఆరోగ్యమే.. ప్రతీ ఇంటికి సౌభాగ్యమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ జయలక్ష్మి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో ఉన్న సిబిఎల్ పరిశ్రమలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలపై ఇటీవలే జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాజంలో మగవారికి ఎంత హక్కు ఉందో మహిళలకు కూడా అంతే హక్కు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరించడం సరికాదన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులను వెంటనే ఖండించి దాడికి పాల్పడిన వారిని ఉరిశిక్ష విధించే విధంగా తగులు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలన్నారు. లేని యెడల మహిళలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు బాగారెడ్డి, ప్రసన్న రావు, నాగభూషణం, మల్లారెడ్డి, చంద్రయ్య, సత్యనారాయణ, దేవరాజ్ విట్టల్, ఖలీల్, లక్ష్మారెడ్డి, న్యాయవాది లక్ష్మి, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుశీల, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

చరిత్ర తిరగరాసేది మహిళలే

వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

'స్త్రీ ఆదిశక్తి. చరిత్రను తిరగ రాసేది మహిళ' అని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక సాయి బాలాజీ గార్డెన్‌లో డీఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలు బ్యాంకులకు రుణాలు సకాలంలో చెల్లించి మన్ననలు పొందాలన్నారు. బ్యాంకులను నడిపిస్తున్న గౌరవం మహిళలకే దక్కిందన్నారు. మహిళలు ఇంటికి పరిమితం కాకుండా ఉత్పాదక, అనుత్పాదక అనే రెండు రంగాలలో రాణిస్తే దేశం పురోగమిస్తుందన్నారు. మహిళలను ముందుకు నడిపించడంలో సమాజం ప్రోత్సహించాలన్నారు. అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని కోరారు. ఆడపిల్లలను బాగా చదివించాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. జిల్లా ఆసుపత్రిలో రెఫరల్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లా డుతూ మహిళలు వడ్డీలేని రుణాలను సద్విని యోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎద గాలన్నారు. బ్యాంకు లింకేజీ, రుణాల పంపి ణీలో ప్రతిభ కనబరచి లక్ష్యాలను అధికమిం చి మండల సమాఖ్యలకు, ఏపీఎంలకు, స్త్రీనిధి సహాయ మేనేజర్లను, వీఏఓలను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సన్మానించా రు. 10,749 స్వయం సహాయక సంఘాలకు 2018-19, 2019-20 సంవత్సరాలకు సంబంధించి వడ్డీలేని రుణ బకాయిలు రూ.38,35,43,000 చెక్కును, మెప్మా ద్వారా 568 సంఘాలకు రూ.3.79 కోట్ల చెక్కును అందజేశారు. మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బట్టి జగపతి,టి యెన్ జి ఓస్ అధ్యక్షులు నరేందర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్ పాల్గొన్నారు.

కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం స్ఫూర్తితో పోరాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం స్ఫూర్తితో నేటి పాలకుల విధానాలపై యువత పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాళ్లబండి వెంకటేశం 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్డీ ఇబ్రహీం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక పోరాటాల్లో వెంకటేశం చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన చేసిన సేవలను చేర్యాల ప్రాంత ప్రజలు స్మరించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో,జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, మాజీ పట్టణ కార్యదర్శి పొలోజు శ్రీహరి,శాఖ కార్యదర్శులు ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి భాస్కర్, ప్రభాకర్, బొంగొని భాస్కర్ మెర్గోజుసత్యనారాయణ,బి. రమ, రాళ్లబండిచందు, అస్గర్,నూరుబి, బోయిని మల్లేశం, మెర్గోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ కార్యాలయానికి శీతలీకరణ యూనిట్ అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ కార్మిక శాఖ కార్యాలయానికి జిల్లా భవన, ఇతర నిర్మాణాల కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో డీసీఎల్ రవీందర్‌రెడ్డి సమక్షంలో బుధవారం శీతలీకరణ యూనిట్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శీతలీకరణ యూనిట్ అందజేసిన యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్మిక శాఖ అధికారివికార్ బాబా, యూనియన్ అధ్యక్షులు షేక్ గౌసోద్దీన్, కార్యదర్శి తాటోజి కరుణాకర్, సభ్యులు వెంకటేష్, రఫీ పాల్గున్నారు.









ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ కొండపాక

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, పారిశుధ్య మహిళా కార్మికులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి స్థానిక సర్పంచ్ లింగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఫ్రాన్సిస్, శౌరి, సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, స్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు. మర్పడగలో గ్రామస్థాయి సిబ్బందికి సత్కరించారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : మహిళలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బెల్లి శ్యామల మాదిగ అన్నారు. బుధవారం మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా బతకాలన్నారు. కార్యక్రమంలో శ్వేత, కరుణ, భాగ్యలక్ష్మి, బాలమని, మమత, సంతోష, పోచమ్మ, పద్మ భావనప్రితి, అంజలి,సిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్: మండల పరిధిలోని గౌరారం పోలీసుస్టేషన్ లో విధులు నిర్వర్తించే మహిళ కానిస్టేబుల్‌ను బీజేవైఎం నాయకులు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సన్మానించారు. బీజేవైయం మండల అధ్యక్షుడు బబ్బూరి రవీందర్ గౌడ్ మాట్లాడారు.

నవతెలంగాణ-మర్కుక్: మహిళా సాధికారత కోసం అందరూ కృషి చేయాలని అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ అన్నారు. మండలంలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ లక్ష్మి రాములుగౌడ్ ఆధ్వర్యంలో మహిళ వార్డు సభ్యులను, అధికారులను, ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్ ఉపసర్పంచ్ కొండల్ గపంచాయతీ కార్యదర్శి నీలిమ, పాఠశాల ఉపాధ్యాయులు నవీన, సరిత హసీనా కృష్ణ వేణి మౌనిక అంగన్వాడీ టీచర్ వసంత ,యశోద పద్మ తదితరులున్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందున్నట్లే..

మహిళలూ ముందుండాలి







- ప్రభుత్వం అండగా ఉంటుంది
- రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందున్నట్లే.. మహిళలూ ముందుండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం ఉదయం షీ టీమ్స్ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు జిల్లా మేజిస్ట్రేట్ రఘురామ్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మతో కలిసి 5కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత షీ టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. అందరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు కదలాలన్నారు. 5కే రన్‌లో స్త్రీల విభాగంలో బి.ఇందు తృతీయ రూ.5 వేలు, బి.హారిక ద్వితీయ రూ.7500, కావ్య ప్రథమ రూ.10 వేల బహుమతి పొందారు. పురుషుల విభాగంలో సి.హెచ్.ఎల్లం తృతీయ రూ.5 వేలు, జి.అభిషేక్ ద్వితీయ రూ.7500, కే.అఖిల్ ప్రథమ రూ.10వేలు బహుమతిని మంత్రి అందజేశారు.

షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

సిద్దిపేట క్రీడా మైదానంలో పునరుద్దరించిన సింథటిక్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. సిద్దిపేట పోలీసు కమిషనర్ శ్వేత, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాలసాయిరాంతో కలిసి షటిల్ బ్యాడ్మింటన్ ఆడారు. షటిల్ బ్యాడ్మింటన్ లో ఫర్ ఫెక్ట్ షటిల్ కాక్ ఆడుతూ అక్కడి వారందరినీ అలరించారు. కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ మంజుల- రాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజిత-వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి దశలవారీగా తోడ్పాటు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్ : మైనారిటీల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ దశలవారీగా కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట తంజీమ్ కోరిక మేరకు మైనార్టీల అభివృద్ధికి రూ.15 లక్షలు రాష్ట్ర మంత్రి హరీశ్ రావు విడుదల చేశారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, సిద్దిపేట తంజీమ్ అధ్యక్షుడు సదర్ సాబ్ జావేద్, ఉపాధ్యక్షుడు యూసుఫ్, తంజీమ్ ప్రతినిధులు, జిల్లా ఆర్టీఏ మెంబర్ ఇర్షాద్ హుస్సేన్, ఇతర పట్టణ మైనారిటీ నాయకులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సిద్దిపేట తంజీమ్ అభివృద్ధికై రూ.15 లక్షలు నిధులు విడుదల చేసి ఇందుకు సంబంధించిన ప్రోసీడింగ్ కాపీ ప్రతులను తంజీమ్ ప్రతినిధులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని, పేద ముస్లిం మైనారిటీల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ముస్లిం మైనారిటీలకు సూచించారు. తంజీమ్ ప్రతినిధుల నిర్ణయం ప్రకారం అనుమతి ఇవ్వాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గోపాల్ రావును ఫోన్ లైనులో మంత్రి ఆదేశించారు. ఈ మేరకు తంజీమ్ అధ్యక్షుడు సదర్ సాబ్ జావేద్, ప్రతినిధులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కౌన్సిలర్లు అక్తర్ పటేల్, రియాజోద్దీన్, ఆదాబ్ మోయిజ్, కో ఆప్షన్ సయీద్, బాబుజానీ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో మంత్రి హరీశ్‌రావు పూజలు

నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప కల్యాణోత్సవంలో బుధవారం రాష్ట్ర వైద్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూజలు చేశారు. ఈ సందర్భంగా బీరప్ప ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి హరీశ్ రావుకు పుష్పగుచ్ఛంతో ఘనస్వాగతం పలికారు. బీరప్ప ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.ఉత్సవాల్లో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు.బీరప్ప ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని.. గోల్లకుర్మలు నిబద్దద, నిజాయితీకి మారుపేరుగా నిలుస్తారని వారి సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఎఎంసీ చైర్మన్ రాజయ్య,మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,సర్పంచ్ నర్సింగరావు,ఎంపీటీసీ నల్లగోండ లక్ష్మి,అయా గ్రామాల సర్పంచులు సంజీవ రెడ్డి,పెంటమీదీ శ్రీనివాస్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు,అనుబంధ కమీటీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 110 మంది రైతులకు స్ప్రింక్లర్లను మంజూరు చేయాలని ఎంపీపీ నిర్మల విజ్ఞప్తి చేయగా మంత్రి హరీశ్‌రావు స్పందించారు. వెంటనే స్ప్రింక్లర్లను మంజూరు చేశారు. రైతులకు తక్షణమే స్ప్రింక్లర్లను మంజూరు చేసిన మంత్రికి ఎంపీపీ, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-కొండాపూర్



అప్పుల బాధలు తాళలేక ఓ రైతు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లేపల్లి రాజు(35)కు 15 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే నూతన ఇంటి నిర్మాణం కోసం రాజు కొంతమేర అప్పు చేశాడు. అలాగే కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌కు కూడా అప్పు తీసుకురా వాల్సి వచ్చింది. కాగా అప్పుల కుప్పలు పెరగడంతో కుటుంబంలో మనస్పర్థలు వచ్చాయి. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో కూడా అప్పుల గురించి భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు.. మాందాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధ తట్టుకోలేకనే తన భర్త ఆత్మహత్య చేసున్నాడని.. మృతుని భార్య చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-ములుగు



గత నెల 24న కొండపోచమ్మ డ్యామ్ దగ్గర ఇంద్రకరణ్ గ్రామస్తుడు చాకలి మధు హత్య కేసులో మరో నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ కేసులో శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం పీరువాడ గ్రామానికి చెందిన నిందితుడు బూర్ల ఈశ్వర్ రావు(27) తప్పించుకు తిరుగుతున్నాడు. నిందితుడు ఇస్నాపూర్‌లో తిరుగుచుండగా గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్‌రెడ్డి అతన్నిన అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుపారీ డబ్బులు రూ.15 వేలు, మొబైలు ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిఇ రిమాండుకు తరలించారు.

అవాలతో మహిళా చిత్రం

నవ తెలంగాణ- గజ్వేల్





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు ఆవాలను ఉపయోగించి స్త్రీ చిత్రాన్ని చిత్రించి బుధవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భగవంతుడు అన్ని చోట్ల ఉండలేక ప్రతి ఇంటిలో స్త్రీని సృష్టించాడు. జననం నీవే, గగనం నీవే, సృష్టివి నీవే, కర్తవు నీవే అందుకే స్త్రీని దేవతతో పోల్చడం మన భారత సాంప్రదాయం అన్నారు.

గ్రామాలభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు అన్నారు. బుధవారం న్యాల్‌కల్ మండలంలో చీకుర్తిలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.15 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు అభివృద్ధి పనులకు సర్పంచ్ సరోజినీ భూమారెడ్డితో కలిసి ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో ప్రతీ గ్రామంలో సీసీరోడ్డు వేయిస్తున్నట్టు తెలిపారు. కాగా ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ నాయకులను సర్పంచ్ శాలువాతో సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ అంజమ్మను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, మండల నాయకులు సర్పంచులు రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి, బసవరాజ్ పటేల్, సంగ్రామ్ పటేల్, రామకృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి, అడవి రెడ్డి, ఇబ్రాయిల్ బాబి, గోపాల్ రెడ్డి, అశోక్ మహారాజ్ పాల్గొన్నారు.

మైత్రి క్రీడా మైదానంలో హెూలీ కేళి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ పర్వదినం పురస్కరించుకొని మైత్రి మైదానంలో నిర్వహి ంచిన హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పటాన్‌చెరు పట్టణంతోపాటు నియో జకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన బిఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యేకు హెూలీ శుభాకాంక్షలు తెలి యజేశారు. ప్రముఖ గాయకురాలు తెలంగాణ తేజు ప్రియా పాడిన జానపద గీతాలు అందరిలో ఉత్సాహం నింపాయి. బీరంగూడ రాజస్థానీ మార్వా డీలు తమ సాంప్రదాయ రీతిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో హెూలీ పర్వదినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేధభావాలను వీడి, పరస్పర ప్రేమాభి మానాలతో, మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో వసంత రుతువుకు నాంది పలుకుతాయన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మహిళల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-రామచంద్రాపురం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమెన్స్ క్లినిక్స్ ప్రారంభించడం సంతోషకరమని, మహిళ సాధికారికతకు పెద్దపీట వేస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్థానిక ప్రజాప్రతినితో కలిసి మల్లి జీఎంఆర్ ఉమెన్స్ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య మహిళ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళల కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కేసిఆర్ కిట్, భద్రత కోసం షీ టీమ్స్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. మహిళా క్లినిక్‌ల ద్వారా మహిళలకు సంబంధించి సాధారణంగా 18 సంవత్సరాలు నిండిన స్త్రీలకు సాధారణంగా వచ్చే వ్యాధులు, గర్భాశయ క్యాన్సర్, రక్తహీనత, మూత్రకోశ సంబంధిత వ్యాధులు , లైంగిక సంబంధమైన అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్స్, అసహజమైన రుతుచక్ర సమస్యలు,శారీరక బరువు మేనేజ్మెంట్ పరీక్షలు చేసి వారికి అందుబాటులో ఉన్న వైద్యం చేసి, లేకుంటే రిఫరల్ ఆస్పత్రులకు పంపించి పూర్తి వైద్యం అందించడానికి ప్రణాళిక తయారు చేసి మహిళా ఆరోగ్యం పట్ల ఫోకస్ చేయనున్నారన్నారు. ప్రతీ మంగళవారం ఓపి ద్వారా మహిళలు అనేక సమస్యలకు ఆయా క్లినిక్‌లలో వైద్యాన్ని పొందవచ్చని, ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఇచ్చిన ఈ అవకాశాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలకు ఉచితంగా న్యాయ సలహాలు

నవతెలంగాణ-జోగిపేట

మహిళలు ఎటువంటి కేసులకైనా ఉచితంగా న్యాయ సలహాలు పొందవచ్చునని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జడ్జి హన్మంతరావు అన్నారు. బుధవారం అందోలు మండలం నేరేడిగుంటలో మండల లీగల్ సెల్ సర్వీస్, సంగారెడ్డి లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చందులత మల్లప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ.. మహిళలు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఎన్నో చట్టాలను రూపొందించినదన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండలంటే చదువు ముఖ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని అన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, మాజీ సర్పంచ్, న్యాయవాది ఎం. జగన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణా గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ న్యాయవాది పీజే విఠల్ రెడ్డి, గ్రామ పెద్దలు మల్లప్ప, శ్రీధర్ రెడ్డి, పట్లోళ్ల శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

దేశాభివృద్ధి కోసం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ సభ్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 'డిజిటల్ టెక్నాలజీ రంగంలో మహిళలల సమానత్వం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు, అడ్వకేట్ లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధి కోసం మహిళా మణులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాలన్నారు. మహిళలపై దాడులు వివక్షత ఆధునిక యుగంలో సైతం పెరిగిపోతున్నాయని వాపోయారు. ఈ దాడులు, వివక్షతను ఆపడానికి ప్రభుత్వం మద్యం నిషేదించాలని, పని ప్రదేశాల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల న్నారు. శ్రామిక మహిళలకు పురుషులతో సమానమైన వేతనాలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న చైల్డ్ కేర్ లీవ్స్ స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు అందరికీ ఇవ్వాలన్నారు. విద్యాసంస్థల్లో మహిళలపై జరుగుతున్న వివక్షతను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి, పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు ఎం. అమరేశ్వరి, అనురాధ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు ఎం. సుచరిత, విశాలాక్షి , జోష్న, కౌసల్య, విజయ, తదితరులు మరియు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని పుర్రోళ్ల దేవమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గుమ్మడిదల ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు బుధవారం రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌కు తెలుపారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేష్ ముదిరాజ్, గుమ్మడిదల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవుని చెరువు నర్సింలు ముదిరాజ్, వార్డు సభ్యులు అతినారం రాము ముదిరాజ్, తుడుం శ్రీనివాస్, కాశబోయిన అంజనేయులు, ఆరేటి ధనుంజయ్, డాకూరి శ్రీశైలం, నారాయణ స్వామి, మెట్టు అంజనేయులు, పుట్ట శ్రీశైలం, తుడుం రాజు, లింగం, యాదగిరి, రాజు, కొనాయపల్లి నర్సింలు, అంజనేయులు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- కేకులు కట్ చేసి ఘనంగా సంబురాలు
- పలు చోట్ల మహిళామణులకు సన్మానం
- మహిళలు అన్ని రంగాల్లో ముందుండి.. మహిళా సాధికారత సాధించాలి
- ప్రజాప్రతినిధులు, నాయకుల పిలుపు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇచ్చి చదివించాలనీ జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా హాజరై మహిళామనులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో మగవారితో సమానంగా రాణిస్తూ, ఆర్మీ వంటి ఉద్యోగాల్లో సైతం మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారన్నారు. ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇచ్చి, మగ పిల్లలతో సమానంగా చదివించాలన్నారు. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళలకు అన్ని రంగాల్లో మగవారితో సమానంగా హక్కులను కల్పిస్తూ చట్టాలు చేశారన్నారు. కుటుంబ ఆర్థిక భారాలలో సైతం నేడు స్త్రీ తోడ్పాటుగా వుంటూ, ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందన్నారు. అనంతరం అదనపు ఎస్పీ టి. ఉషావిశ్వనాథ్ మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే ఈ సృష్టే లేదు అంటూ స్త్రీ శక్తి గొప్పదనాన్ని తెలియజేశారు. అన్నిరంగాలో మగవారితో సమానంగా రానిస్తూ తమ సత్తా చాటుతున్న మహిళలందరికి అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల సాహయార్థం కొన్ని కంపెనీలు 'షీ-షటిల్' వంటి ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాయన్నారు. అదే విధంగా జిల్లా పోలీసు శాఖ సబ్-డివిజన్‌ల వారిగా ప్రత్యేక షీ టీం బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళా సాధికారతకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేస్తూ, జిల్లా మహిళా సిబ్బందికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అప్రిసియేషన్స్ మరియు బహుమతులు ప్రధానం చేశారు. ఎఆర్ అనిత, సంగారెడ్డి డియస్పీ రవీంద్రారెడ్డి, ఎఆర్ డియస్‌పి జనార్ధన్, మెడికల్ ఆఫీసర్ డా.జ్యోతి, హేమరాణి ఇన్స్పెక్టర్ విమెన్ పియస్, శ్రీదేవి ఇన్స్పెక్టర్ కమ్యూనికేషన్, జిల్లా పోలీస్ మహిళాసిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్ : మహిళలకు అన్ని రంగాల్లో తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. బుధవారం ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని మహిళా ప్రజా ప్రతినిధులను సన్మానించారు. బీఆర్ఎస్ జహీరాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు మంజుల వెంకట్, నాల్కల్ మండల ఎంపీపీ అంజమ్మను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు సృష్టి కర్తలు, మహిళలు లేకుండా ప్రపంచా మనుగడనే లేదన్నారు. సీఎం కేసీఆర్ మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తున్నారన్నారు. మహిళల కోసం కల్యాణ లక్ష్మీ షాదీముబారక్, గర్భిణి స్త్రీలకు పౌష్టిక ఆహారం, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన ప్రసవం, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్స్, వృధ్యాపంలో పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. ఎంపీపీ అంజమ్మ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్, మాజీ జెడ్పీటీసీ చంద్రాప్ప, గ్రామ సర్పంచ్ సరోజినీ భుమారెడ్డి, సర్పంచ్ లు చంద్రశేఖర్, రవి కుమార్, రాజ్ పటేల్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చింతల హరికుమార్ అన్నారు. స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు, త్రీ, ఫోర్ ఆధ్వర్యంలో కళాశాల మహిళ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. సృష్టికి మూలమైనటువంటి స్త్రీని అందరూ గౌరవించాలని నేడు ఆధునిక సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని ఉత్తమ మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు అందరూ సమాజంలో గొప్పగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.రామ్ చందర్, నందు గౌడ్, మహిళా అధ్యాపకులు నవీన, నికిత, ఇరిషత్ సుల్తానా, లావణ్య, శ్వేత, అధ్యాపకులు దత్తు, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఐక్యమత్యంగా ఉన్నప్పుడు సమస్యలన్నీ వాటంతట అవే పరిష్కారం అవుతాయని టీఆర్ఎస్ మహిళ మండలాధ్యక్షురాలు మంజుల వెంకట్ అన్నారు. బుధవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని పథకాల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అయినప్పటికీ నేడు మహిళలు ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. సరస్వతి, స్వరూప, నాగలక్ష్మీ, చంద్రకళ, తపస్సు సుల్తానా, రజియా, రాములమ్మ, గీత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవించినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. ప్రతీ పురుషుని విజయం వెనుక స్త్రీల పాత్ర సగభాగ మన్నారు. పూర్తిగా మహిళ మణుల పాలకమండలి కలిగిన గ్రామ పంచాయతీగా నర్సాపూర్ ప్రత్యేకత చాటిందన్నారు. సర్పంచ్‌తో మొదలుకుని ప్రతీ వార్డ్ సభ్యులు కూడా మహిళలే కావడం ఆ పంచాయతీ ప్రత్యేకతమన్నారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, సర్పంచ్ పాపమ్మ, పాలక మండలి సభ్యులు యంబరి కంశమ్మ, శేరి సావిత్రి, మొల్ల మున్నిబీ,బెగరి బాలమ్మ, పాంపాటి సాయమ్మ, చాకలి జయశ్రీ, పార్టీ నాయకులు సాయిలు, దస్తగిరి,స్కూల్ చైర్మెన్ కిష్టయ్య, యంబరి నర్సింలు, చిన్న భూమయ్య హన్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సమానత్వం మహిళ హక్కు అని, రాజ్యాంగంలోని సమానత్వం, స్వేచ్ఛ, లౌకిక విలువలు, సామాజిక న్యాయ సూత్రాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని హైదరాబాద్ లోని దృష్టి వెల్ నెస్ క్లినిక్ వ్యవస్థాపక డైరెక్టర్, మానసిక వెద్యురాలు డాక్టర్ పూర్ణిమ నాగరాజ పిలుపునిచ్చారు. గ్లోబల్ టాలెంట్ స్ట్రాటజీస్ కన్సల్టెంట్, సలహాదారు లేఖ శిష్టతో కలిసి ఆమె హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాల యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. 'డిజిట్ అల్: లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ, సాంకేతికత' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ, లింగ సమానత్వం ఆవశ్యకతను నొక్కిచెప్పారు. మహిళల భద్రత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణిమ పిలుపునిచ్చారు. గీతం మహిళా సాధికారిత కమిటీ సమన్వయకర్తలు డాక్టర్ ఎస్. ప్రసన్నలక్ష్మి అతిథులను స్వాగతించగా, డాకర్ దేవినా వందన సమర్పణ చేశారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ వెస్ట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.అక్కలక్ష్మి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాకృతి బృందం, ముఖ్యంగా జీఎస్ హెచ్ఎస్ అధ్యాపకులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించడమేగాక, అతిథులు ప్రత్యేక ప్రశంసలనందుకున్నాయి.

సదాశివపేట : జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘం సమావేశ మందిరంలో కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మెన్ చింత గోపాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరైకేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. పట్టణ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్త్రీ లేకపోతే జననం లేదు.. అసలు సృష్టే లేదన్నారు. తదనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల గ్రూపులకు, వీధి విక్రయదారుల 2, 3వ విడత రుణ పంపిణీలో భాగంగా రూ.కోటి 74 లక్షల 80 వేల చెక్కును గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు వడ్ల మహేశ్వరి వీరేశం, రేణుకశివ, సాతాని లలిత శ్రీశైలం, నల్ల శివలక్ష్మి సత్యం, ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు, తదితర డ్వాక్రా గ్రూప్ పిఆర్పీ. సీఈఓ. ఆర్పీలు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పరిధిలోని శాంతినికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాలి పటేల్ అరవింద్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్త్రీలకు ఒక ఉన్నత స్థానం కల్పిస్తాన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో ఆ దేశం అభివృద్ధి చెందుతుందని ఎందరో మేధావులు తెలియజేశారన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ పురపాలక సంఘంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మహిళా కౌన్సిలర్లు కల్పన, రాజేశ్వరి, నవనీత, మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళా సాధికారతను సాధించాలని నేటి బాలికలు రేపటి మహిళా శక్తులుగా ఎదగాలి అని చెప్పారు. మున్సిపల్ కమీషనర్ ఎ.సుజాత మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు ఉద్యోగం, రాజకీయం అన్నిటిలో 50శాతం రిజర్వేషన్ తో ముందడుగు వేస్తున్నారన్నారు. అనంతరం మహిళా కౌన్సిలర్లను సన్మానించారు. విద్యార్థులు, ఎస్‌హెచ్‌జీ మహిళలు ఉత్సహంగా ఆటలు, పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు. చైర్‌పర్సన్ సతీమణి తుమ్మల సునీత, ఆర్ఓ వెంకట రామయ్య , మెప్మా టి.యం.సి శ్రీనివాస్, ఆర్‌పిలు, ఓబిలు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

జిన్నారం : ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో అభివృద్ధి దాయకమైన పాత్రను నేడు మహిళలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఎం రాజు నాయక్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన జిన్నారంలో ఎస్‌హెచ్‌జి గ్రూప్ ప్రతినిధులకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించి స్థానిక వెలుగు ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికపరమైన సామా జిక కోణంలో స్ఫూర్తిదాయకమైన పాత్రతో నేడు మహిళలు అన్నింట ఆకాశమే హద్దుగా ముందు నిలవడం సంతోషంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాసెస్ బ్యాంక్ సేవలు రోజురోజుకు విస్తరిస్తున్నాయంటూ వాటిని పూర్తిస్థాయిలో సద్దినం చేసుకోవాలని కోరారు. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, 24 ఇంటు సెవెన్ పనితీరు, పొదుపుపై అధిక వడ్డీ, 777రోజులకు సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీ లాంటి సౌకర్యాలు విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. వెలుగు ఏపీఎం నరేందర్ ,జిన్నారం ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ ఎం రామ్ గోపాల్ అకౌంటెంట్ ప్రభాకర్ రెడ్డి, వెలుగు పథకం సీసీలు సిఏలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన స్వయం సహాయక బృందాల మహిళా సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మండలం అన్నారం పంచాయతీ పరిధిలో ఉన్న మహిళ వార్డు సభ్యులను, మహిళ ఎంపీటీసీలను, మహిళా ఉపాధ్యాయులను, అంగన్వాడీ టీచర్లను, ఆశా వర్కర్లను, పంచాయతీ పారిశుధ్య మహిళలను, ప్రభుత్వ ప్రయివేటు రంగ సంస్థల్లో పని చేస్తున్న మహిళలను పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువా, చీర బహుమతులు ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సర్పంచ్ మేడిపల్లి మురళి మాట్లాడుతూ.. దేశంలోని మహిళ తల్లి ఔనత్యం గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఆ మాతృమూర్తికి భూదేవంత సహనం ఉంటుందన్నారు కార్యక్రమంలో వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, డి లక్ష్మణ్, బి నరహరి, దర్గా శ్రీనివాస్, నీనా గోస్వామి, ఎంపిటిసి లు మద్ది మల్లమ్మ, లక్ష్మి, నాయకులు సాయి, దప్పు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని హద్నూర్ గ్రామ వీరమని రాజ్‌కుమార్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హద్నూర్ గ్రామ రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పాల్గొని కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. హూసెల్లిలో మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు.

రాయికోడ్ : మండల కేంద్రమైన రాయికోడుతోపాటు మామదాపూర్ ,సంగాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ వివిధ రంగాల్లో ఉన్న మహిళలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆడపడుచులకు అన్ని విధాల ప్రోత్సాహకాలు ఇస్తున్నదన్నారు.



సంగారెడ్డి



నారాయణఖేడ్



పటాన్‌చెరు



జహీరాబాద్



జహీరాబాద్



జహీరాబాద్



అమీన్‌పూర్



గుమ్మడిదల



సదాశివపేట



సదాశివపేట



సదాశివపేట



జిన్నారం



న్యాల్‌కల్



రాయికోడ్

రుణ లక్ష్యాలను చేరుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బ్యాంకర్లు రుణాల లక్ష్యాన్ని చేరుకోవాలని, వివిధ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సమన్వయ, సంప్రదింపుల కమిటీ(డిసిసి, డిఎల్ఆర్‌సి) సమావేశం జరిగింది. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలలో యూనిట్ల గ్రౌండింగ్ , లక్ష్యాల పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ల ద్వారా వివిధ పథకాలలో అందిస్తున్న యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని, 15 రోజుల్లోగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, బ్యాంకర్లకు ఆదేశించారు.స్వయం ఉపాధి కింద కొత్తగా వ్యాపారం చేయడానికి దరఖాస్తు చేసుకున్న వారినీ ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు. అధికారులు బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసే లక్ష్యాలను సాధించాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటికి సంబంధించిన పురోగతిని ఎల్డీఎం గోపాల్ రెడ్డి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణాల లక్ష్యం రూ.2450 కోట్లు కాగా డిసెంబర్ 22 నాటికి రూ.2070 కోట్ల రుణాలు మంజూరీ చేశారని, ఎంఎస్ఎంఈ రుణ లక్ష్యం 950 కోట్లకు గాను లక్ష్యాన్ని మించి 1104.87 కోట్లు ఇచ్చారని, డీఆర్డిఏ ద్వారా స్వయం సహాయక సంఘాల కు రూ.840.15 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్దేశించగా ఇప్పటి వరకు 836.38 కోట్ల రుణాలు అందించారని వెల్లడించారు. మెప్మా రుణ లక్ష్యం రూ. 98.34 కోట్లు కాగా, ఇప్పటికే రుణ లక్ష్యాన్ని అధిగమించి 100.47 కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు. లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ గోపాల్ రెడ్డి, ఆర్బిఐ ఏజీఎం ఆలీబాబా, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ ప్రజా దర్బార్



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద 13 విడత ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ, ప్రజా వేదికను నేటి ఉదయం 10 గంటలకు ఉంటుందని ఎంపీడీఓ వెంకటరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆర్డిఎ అడిషనల్ పిడి, ఎంపీపీ, జెడ్పీటీసీలు హాజరవుతారన్నారు.

ఆరోగ్య మహిళ.. ఆ ఇంటికి సౌభాగ్యం



నవతెలంగాణ-ఝరాసంగం

ప్రతీ కుటుంబంలో మహిళ ఆరోగ్యవంతురాలుగా ఉండాలంటే వారికి మెరుగైన వైద్యం అందించాలని అప్పుడే ఆరోగ్య మహిళా.. ఆ ఇంటికి సౌభాగ్యంగా ఉండగలుగుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధఎరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తూ.. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఇతరులకు చెప్పుకోలేనటువంటి సమస్యలను ధైర్యంగా వైద్యుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు కృషి చేయాలన్నారు. ముందుగా వైద్యులకు ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం లకు మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో కుప్పా నగర్ గ్రామానికి చెందిన శంకర్ కు లక్ష రూపాయల ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఎంపీటీసీలు రజినీ ప్రియ, విజేందర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శంకర్, మండల వైద్యాధికారి రమ్య, సిహెచ్‌ఓ సుదర్శన్, సర్పంచులు అమర్జిత్,చిన్న సంగయ్య, బసవరాజ్ పాటిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నాలుగు కేంద్రాలలో ఏర్పాటు...

సంగారెడ్డి జిల్లాలోని.. ఝరాసంగం, ఆర్‌సి పురం జిన్నారం, బిలాల్ పూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రం కింద మహిళలకు సరైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు సమగ్ర మహిళా ఆరోగ్య పథకం రూపొందించిందన్నారు. దీని ద్వారా సరైన స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స, మందులు పంపిణీ చేయబడతాయన్నారు. అన్ని వయసులలో గల మహిళలకు ఎనిమిది రకాల సేవలు ప్రతి మంగళవారం అందించేందుకు వైద్యాధికారులు పనిచేస్తారన్నారు. ఒకవేళ మహిళలు చెప్పుకోలేనటువంటి వ్యాధులుతో ఎవరైతే బాధపడతారో అలాంటి వారు ధైర్యంగా ముందుకు వచ్చి పీహెచ్‌సిలల్లో చికిత్సలు చేసుకోవాలన్నారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం 57 రకాల రక్త పరీక్షలు నిర్వహించి ఒకవేళ ఆమెకు బ్రెస్ట్ క్యాన్సర్ అని నిర్ధారణ అయితే స్పెషలిస్టులతో చికిత్సలు అందిస్తారన్నారు.ఈ సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ
మెదక్
గురువారం 9 మార్చి 2023

మొక్కలు నాటిన మహిళలు



నవతెలంగాణ-మర్కుక్,గజ్వేల్

మహిళా దినోత్సవం సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఉమా మహేశ్వర కాలనీలో మహిళలు గ్రీన్ ఛాలెంజ్ చేపట్టారు. ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. మేఘనరావు, టీ.ప్రసన్న. టి.రాజమణి, ప్రసన్న, వైష్ణవి, రాజమణి, మానస, సుమలత, స్వప్న, సుమా, జ్యోతి,భాగ్యఅనిత, సబిత, పల్లవి తదితరులున్నారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న ఐకెపి మహిళా సీఏలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐకేపీ ద్వారా మహిళా సంఘాలకు ఉత్తమ సేవలను అందించినందుకుగాను మనోహరాబాద్ మండలానికి బెస్ట్ అవార్డు లభించింది. బుధవారం మనోహరాబాద్ మండలానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో మన మండలానికి జిల్లాలో 20 మండలాలలో బెస్ట్ మండలంగా ఉత్తమ అవార్డు వచ్చినట్టు ఐకెపి ఎపిఎం పెంట గౌడ్ పేర్కొన్నారు. బెస్ట్ సీసీగా కృష్ణవేణికి రావడం జరిగింది. బెస్ట్ వివోగా రామాయపల్లి గ్రామ సంఘానికి వివోఏగా సీసీగా విజయలక్ష్మి. మండల సమాఖ్య అధ్యక్షురాలు అనిత. శ్రీనిధి మహిళా బ్యాంకులో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నందున లతకు, కార్యదర్శి స్వప్న లకు అవార్డులు రాగా మండలానికి నాలుగు అవార్డులు కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో అందజేసినట్టు తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలపై తగ్గిన లైంగిక దాడులు
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి





నవతెలంగాణ-నర్సాపూర్

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల కింద సుమారు రూ.15 కోట్లు మంజూరు కాగా ఈ చెక్కులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా మహిళా సంఘాల సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి లు మాట్లాడుతూ మహిళలు తన కాళ్లపై తాను నిలబడి ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళలకు అన్ని రంగాలలో మగవారితో సమానంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. గత ప్రభుత్వాల హాయంలో మహిళలపై లైంగిక దాడులు అత్యాచారాలు ఎక్కువగా ఉండేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు తగ్గాయన్నారు. మహిళలు సృష్టికి మూలమని ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరి వెంకట్ రెడ్డి, ఎంపీపీలు కల్లూరి హరికృష్ణ, వెంకట నర్సింగ్ రావు, పిఎసిఎస్ చైర్మన్లు రాజు యాదవ్. వెంకట్రామిరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి భీమయ్య, ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఐకెపి ఎపిఎం గౌరీ శంకర్, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అన్నారు. బుధవారం పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 60 వేల చెక్కులు శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప సర్పంచ్‌లా ఫోరం అధ్యక్షులు నవీన్, మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

పైతరలో ఘనంగా రథోత్సవం ఊరేగింపు



నవతెలంగాణ- కొల్చారం

కొల్చారం మండలం పైతర గ్రామంలో బుధవారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రథోత్సవం ఊరేగింపు కనుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై ఉంచి గ్రామంలోని వీదుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో హర హర మహాదేవ అంటూ జయజయ ధ్వనాల మధ్య గ్రామంలోని వీధుల గుండా రథోత్సవాన్ని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా గ్రామస్తులు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏళ్లుగారి రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ చంద్రారెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పుట్టి చంద్రయ్య, బోయిని లచ్చయ్య, మిద్దె కిష్టయ్య, కోరంపల్లి సత్తయ్య, తాటి మల్లేశం, షాదుల్లా, మడబోయిన మల్లేశం, సంతు, నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటిపాపలను కాపాడాల్సిన బాధ్యత వైద్యాధికారులదే



నవ తెలంగాణ-టేక్మాల్

కంటిపాపలను కాపాడాల్సిన బాధ్యత వైద్యాధికారులపైనే ఉందని, మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షి అన్నారు. బుధవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌తో పాటు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి, ఆస్పత్రి ప్రాంగణంలో పరిశీలించారు. ఎంతమంది ఆస్పత్రికి వస్తున్నారు, ఔట్ పేషెంట్లు ఎన్ని, ఎన్ని డెలివరీ అవుతున్నాయని ఆరా తీశారు. ప్రభుత్వం ఆస్పత్రులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అవసరమున్న పరికరాలను అడిగి తెప్పించుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతాయుతంగా పని చేస్తే, మంచి గుర్తింపునిస్తుందన్నారు. సకాలంలో విధులకు హాజరు కాని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంకితభావంతో ఉన్న యువ మెడికోలు డాక్టర్లు వచ్చారని వారి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-మర్కుక్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థినిలకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, పెయింటింగ్ పోటీలను ఇటీవల సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు మర్కుక్ ఎస్ఐ వి.హరిశ్ అధ్వర్యంలో మర్కుక్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో మర్కుక్ మండలంలో విజేతలుగా నిలిచిన మర్కుక్ కస్తూర్బా గాంధీ బాలికలు పదవతరగతి చదువుతున్న ఎస్.రుచితకు మొదటి బహుమతి, బి.అశ్వినికి సిద్దిపేట సిపి శ్వేత, పాఠశాల ఎస్‌వో బాగ్యలక్ష్మీతో కలసి బుధవారం మహిళా దినోత్సవంలో భాగంగా గజ్వేల్ మహతి ఆడిటోరియంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎస్ఐ హరిశ్, తదితరులున్నారు.

పీహెచ్‌సీలో మహిళలకు సన్మానం



నవతెలంగాణ-వెల్దుర్తి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యశాల ఆవరణంలో కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ అమ్ముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు, సంఘసేవకురాలు ముక్తాబై డాక్టర్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, డాక్టర్ శిరీష వైద్య సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి , అంగన్వాడి టీచర్లు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలి

- ఆరోగ్య మహిళా రిఫరల్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మెదక్ టౌన్

మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉంటే ఇల్లు, సమాజం, రాష్ట్రం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా రెఫరల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రమేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు సౌభాగ్యం అనే నినాదంతో మహిళల కోసం బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావిస్తాం కాబట్టి ఎంత సంపాదించినా, ఎంత విజ్ఞానాన్ని కూడబెట్టినా పిల్లలకు ఇచ్చే ఆరోగ్యం సరిగా లేకపోతే ప్రతి ఒక్కరు ఆర్థిక స్తోమత కోల్పోతారన్నారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగా దీనిలో 53 రకాల పరీక్షలు చేసే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు అనారోగ్య సమస్యలు ఉంటే వారు ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ కార్యక్రమం మంచి అవకాశమన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్లు, నర్సులను ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి చందు నాయక్ ,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువు

జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలి
నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువైందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు భద్రత కరువైనందున మహిళలపై అత్యాచారాలు లైంగిక దాడులు పెరిగాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే మహిళలపై కపట ప్రేమ చూపిస్తూ మిగతా సమయాల్లో మహిళలను ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మహిళా ఆర్థికభివృద్ధి శూన్యమన్నారు. చట్టసభల్లో జనాభా దమాషా ప్రకారం చట్టసభల్లో అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేందర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు బుధవారం తూప్రాన్ మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి జీతాలను వెంటనే చెల్లించాలంటూ డీఎల్పీఓకు కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ జీతాలు లేకుండా కార్మికులు ఎలా బ్రతకాలని ఆయన ప్రశ్నించారు. గత మూడు నెలలుగా వేతనాలు లేక పండగపూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు అధికారులకు అందరికీ ప్రతి నెల ఒకటో తారీకు జీతం తీసుకుంటారు కానీ దళితులైన గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి జీతం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలన్నారు. జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఎల్‌పీఓ, ఎంపీడీవోలకు మెమోరండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 13, 14న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగుతున్న 48 గంటల ధర్నాలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. శేఖర్ స్వామి, యాదగిరి, నర్సింగ్ రావు, రాజు, బాలయ్య, పోచయ్య, శంకరయ్య, నర్సింలు, సత్తమ్మ, సరిత, లక్ష్మి దుర్గయ్య, రవి, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ

- పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మ్యాదం బాలకృష్ణ,
- పీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలకృష్ణ, పీసీసీ నాయకులు సుప్రభాతారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో హత్ సే హత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు హామీ, కేజీ నుంచి పీజీ ఉచిత విద్య దళిత సీఎం, మూడెకరాల భూమి రైతు రుణమాఫీ హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అభివృద్ధి చేయడంలో వెనుకంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆవుల రాజిరెడ్డి నాగపూర్ మాజీ సర్పంచ్ అక్బర్, కాంగ్రెస్ రామాయంపేట అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఎంపిటిసిలు శివకుమార్, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పంతులు భూమయ్య, జిల్లా వికలాంగుల అధ్యక్షులు విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాగిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అప్సర్, భరత్ గౌడ్, అనురూప్, మల్లేష్, శ్రీశైలం, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలి

జెడ్పీ చైర్‌పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్రంలోని మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ అనే కార్యక్రమాన్ని చేపట్టారని జెడ్పీ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మహిళ దినోత్సవం సందర్భంగా మనోహర బాద్ మండలం కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆరోగ్య మహిళ అనే బ్రోచర్‌ను ప్రారంభించారు. మహిళలకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరు చేసిన వడ్డీ లేని రుణాల మంజూరు ప్రతులను మనోహరాబాద్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సమావేశంలో మహిళ లబ్దిదారులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణమూర్తి , ఎంపీపీ పురం నవనీత రవి, ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ఎంపీటీసీ లత వెంకట్ గౌడ్, సర్పంచ్‌లు మహిపాల్ రెడ్డి , నాగభూషణం, నత్తి మల్లేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ బిక్షపతి , శేఖర్ గౌడ్, బండి నరేందర్ గౌడ్, బాలేష్ , సాయి రామ్ గౌడ్, సుధాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆరోగ్యం మహిళ పథకం ప్రారంభోత్సవం

- ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకం
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- దాక్టర్ మెడికల్ అధికారి శిరీష



నవతెలంగాణ-వెల్దుర్తి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళ పథకాన్ని మండల కేంద్రంలో ని పీహెచ్‌సీలో బుధవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆంజనేయులు, డాక్టర్ శిరీషలతో కలిసి ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళవారం వారికున్న రుగ్మతలను పరిశీలించి ఉచిత మందులు అందజేయడానికి మహిళా డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా మహిళ డాక్టర్లు అందుబాటులో ఉండి చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తిరుమల అనంతరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-చిలిపిచెడ్

మండల పరిధిలోని అంతారం గ్రామంలో సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సీడీపీఓ హేమభార్గవి, మెదక్ జిల్లా బీడబ్ల్యూఓ బ్రహ్మాజీ, నర్సాపూర్ సీడీపీఓహేమ భార్గవి, డాక్టర్ మాధవి గైకనలిగిస్ట్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గాయత్రి, హాజరయ్యారు.. ఈ సందర్భంగా మహిళలలను సన్మానించారు. ఈ సందర్భంగా బీడబ్ల్యుఓ బ్రహ్మాజీ మాట్లాడుతూ చిన్నతనంలోనే బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే మహిళలకు పెళ్లిళ్లు చేయాలన్నారు. మహిళలు అంతారం సర్పంచ్ అశోక్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గ రెడ్డి, ఫైజాబాద్ సర్పంచ్ మనోహర నరసింహారెడ్డి, శిలాంపల్లి సర్పంచ్ కవిత ముకుందా రెడ్డి, ఉప సర్పంచ్ నరహరి, వార్డ్ మెంబర్లు స్నేహలత కృష్ణ గౌడ్, పెట్టమ్మ, సోనీ, చెన్నయ్య లస్కర్, పంచాయతీ సెక్రెటరీ రవిశంకర్ రెడ్డి, గ్రామానికి చెందిన మహిళలు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి హాజరైన ట్రైనీ ఐఎస్ఎస్, ఐఈ ఎస్‌లతోపాటు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్, మహిళ సంఘాల సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళలకు ట్రైని మహిళా అధికారులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మనోహరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరేశంలతోపాటు అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు. మల్కాపూర్ లోట్రైనింగ్ అధికారులు ప్రియాంక, ప్రజ్ఞ, వికాస్, రాఘవేంద్ర పాండే, చమన్సింగ్, సర్పంచ్ మహాదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోవింద్, మహిళలు పాల్గొన్నారు.

మున్సిపల్ కేంద్రంలో ....

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో కలిసి మున్సిపల్ చైర్మన్ ముందు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహిళలందరికి ఉచిత మెగా హెల్త్ క్యాంపు డాక్టర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తూప్రాన్ తహసీల్దార్ జ్ఞానజ్యోతి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లల పట్ల వారి అనుభవాన్ని పంచుకున్నారు, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా గ్రూపులకు పావులా వడ్డీ రుణాల చెక్కును అందచేశారు. మహిళల అభివృద్ధికి అభ్యున్నతి కోసం మున్సిపల్ చైర్మన్ మంచి సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, గీతా స్కూల్ కరస్పండెంట్ ఉషారాణి, కౌన్సిలర్లు ఉమా సత్య లింగం, బొంది అరుణ గౌడ్, లావణ్య దుర్గా రెడ్డి, డాక్టర్ల బృందం, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, చేపూరి స్వప్న, గబ్బుల సంతోషి, జయప్రద మేడం పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలు ఆటల పోటీలు నిర్వహించి చైర్మన్ చేతుల మీదుగా బహుమతులను అందచేశారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబందు ఆధ్వర్యంలో పట్టణంలోని అంగన్వాడి టీచర్లకు. మహిళా రేషన్ డీలర్లకు మెమెంటోలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు. అంగన్వాడి టీచర్లు. మహిళా రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : శ్రామిక మహిళల శ్రమను గుర్తించడమే అంతర్జాతీయ మహిళ దినోత్సవానికి సార్థకత లభిస్తుందని డాక్టర్ ఉష సీతాలక్ష్మి అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) అధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళ సఫాయి కార్మికులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ ఉష సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళల శ్రమతోనే సమాజం ముందుకు పోతున్నప్పటికి వారి శ్రమకు గుర్తింపు లేదన్నారు. మహిళల శ్రమకు విలువ ఇవ్వాలన్నారు. మహిళలకు భద్రత కరువైందన్నారు. మహిళ రైతుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకురాలు అశాలత మాట్లాడుతూ మహిళల హక్కుల అమలు కోసం ఉద్యమించాలన్నారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ అంబేద్కర్, పూలే,సావిత్రి బాయిల త్యాగంతో మహిళకు హక్కులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, నస్కల్ సర్పంచ్ కవిత, ఎంపీటీసీ లహరి క్రిష్టారెడ్డి, ఏవోలు శ్రీలత కావేరి సఫాయి కార్మిక సంఘం నేత ఆయా గ్రామాల మండల సమైక్య సభ్యులు మహిళలు పరిశుద్ధ కార్మికులు తంబలి రమేష్ , చంద్రం, ప్రశాంత్, భీమ్ సేఫ్ నాయకులు నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ-టేక్మాల్ : ఆకాశమే హద్దుగా అన్నింటిలో ముందుండి, అభివృద్ధి పథంలో ఎదగాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఆకాశమే హద్దుగా అన్నింటిలో మహిళలు ఎదిగి ముందుండాలన్నారు. నేటి మహిళలు వంటింటిని వదిలి ఆకాశంలో పైలెట్ నడిపే స్థాయికి అన్నింటిలో పురుషులతో పోటీపడి సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు మహిళలను వంటింటికి, ఓటు బ్యాంకుగానే చూశారని గుర్తు చేశారు. మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కేసీఆర్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. పావలా వడ్డీ రుణాలతో మొదలుకొని, ప్రతి మహిళ వ్యక్తిగతంగా ఆర్థికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందు నాయక్, డాక్టర్ శాలిని రెడ్డి , డాక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, కృతిక రెడ్డి, మండల అభివృద్ధి అధికారి, భారతి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కార్యదర్శి అవినాష్, ఎంపీపీ చింత రవి సప్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు, ప్రజా భాస్కర్, కవిత అశోక్, లావణ్య రెడ్డి, శ్రీనివాస్, వేల్పుగొండ నారాయణ, గోపాల్, స్వరూప, శివకుమార్, యాదయ్య ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ ఐక్య సంఘాల సభ్యులు ఉన్నారు.









మహిళలు సమగ్రాభివృద్ధి సాధించాలి

నవతెలంగాణ-బెజ్జంకి

మహిళలు పరస్పర సహకారంతో అన్నింటా సమగ్రాభివృద్ధి సాధించాలని సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి అద్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తన స్వంత ఖర్చులతో గ్రామంలోని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు.ఎంపీటీసీ కొమిరే మల్లేశం,ఉప సర్పంచ్ బామండ్ల తిరుమల,వార్డ్ సభ్యులు,గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.





పనులు వేగవంతం చేయండి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ- గజ్వేల్

ఉమామహేశ్వర దేవాలయ పనులు వేగవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం ఆలయంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ నెల 11, 12, 13వ తేదీల్లో జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేయాలని దేవాలయాల చుట్టూ పరిశుభ్రత ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రముఖుల హాజరవుతున్నందున అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. చెత్తాచెదారంతోపాటు ఇతర పనులు కూడా పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. దేవాలయ పునర్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసే అలంకరణ పూర్తి చేయాలని ఆయన కోరారు.

13న మైనారిటీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



నవ తెలంగాణ-దుబ్బాక

2022-23 సంవత్సరానికి గాను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు ఈనెల 13 న దుబ్బాక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 13న ఉదయం 11 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ తెలిపారు. లబ్దిదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తరాల లతా మహేందర్ తో కలిసి మహిళ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యమని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలని, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తరాల లత మహేందర్, డాక్టర్ నిఖిత, వైద్య బృందం, ఆశ వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు, కార్యదర్శి శారద, మహిళలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం



నవతెలంగాణ- గజ్వేల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో మహిళా రైతులతో కేక్ కట్ చేయించి వారిని శాలువతో సత్కరించి మెమోంటో బహుకరించారు. తెలంగాణ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ ఊడేం కృష్ణ రెడ్డి, భారస మండల ప్రెసిడెంట్ బెండే మధు, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, మర్కుక్ మండల ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ జఖి ఉద్దీన్,సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ , వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రూబెన్ , యాదగిరి, బాల కిషన్, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల దేవేందర్, రమేష్ గౌడ్, భీమప్ప,శివకుమార్, ఉమర్,ఆత్మకమిటి డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, శ్రీను, వెంగల స్వామి,రాజు, సర్పంచ్లు బాల్ చంద్రం, రజిత వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, మహిళా రైతులు, సూపర్వైజర్ మహిపాల్ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10 న మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించబడునని ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ తెలిపారు. మండల ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్లు, మండల స్థాయి అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

డయాలసిస్ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్ తెలిపారు. అధునాతన పరికరాలతో డయాలసిస్ సెంటర్ నుఏర్పాటు చేయడం జరిగిందని,పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శేఖర్,సురేష్, సంపూర్ణ, ప్రశాంత్, శ్రీనాథ్ ఉన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి తాత మనవడు మృతి





నవతెలంగాణ-ములుగు

ప్రమాదవశాత్తు కొండ పోచమ్మ సాగరు కాల్వలో మునిగి తాత మనవడు మృతి చెందిన ఘటన ములుగు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... అడవిమజీద్ గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య(60), తన మనవడు పిట్టల జస్వంత్(12) మంగళవారం పొలం వద్దకు వెళ్లారు. కూడుకుంట్ల కాల్వలో తన మనవడికి ఈత నేర్పించడానికి ఇద్దరు కాల్వలో దిగారు. ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో మునిగి మృతి చెందారు. మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


















నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మానస సుభాష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీ ఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రవీంద్రావు, ఏపీవో పద్మ,పంచాయతీ కార్యదర్శులు శారద, కల్పన ,జ్యోతి, రాజమ్మ, వనిత, ఎల్లయ్య, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాకేష్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్ : మహిళా లోకం లేకుంటే మనిషి మనుగడ లేదని అచ్చుమాయపల్లి గ్రామ ఉపసర్పంచ్ దేవరాజ్ అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయపల్లి గ్రామంలోఉపసర్పంచ్ దేవరాజ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు, సిఏ, వివో లీడర్లు గ్రామ పంచాయతీ మహిళా కార్మికులందర్నీ శాలువాతో సత్కరించిఅభినందించారు. అనంతరం వారికి మిఠాయి తినిపించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి పట్ల మహిళ సాధికారత పట్ల ప్రభుత్వం అండగా ఉంటుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మహిళా లోకం లేకపోతే మనిషి మనుగడ లేదని అన్నారు. తదనంతరం అంగన్వాడి సెంటర్లో పిల్లల భోజన సౌకర్యర్థం వంట పాత్రను అంగన్వాడీ

నవతెలంగాణ- గజ్వేల్ ప్రభుత్వ మహిళ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య పి.వి. ఉమా శశి, ఉప ప్రధానాచార్యులు డాక్టర్. శ్రీపాద. శర్వాణి, అధ్యాపకులు ఎం. మంజుల, . పి. సౌజన్య, డాక్టర్ జె. ఉమారాణి,. బీ.కస్తూరి భాయ్, డాక్టర్, ఏ, సరోజ, సిహెచ్. ఉమారాణి, డి. సుమలత, వి. సరోజన, డాక్టర్. పి. జ్యోతి, , నీలిమ,, కవిత,. లలితమ్మ, రమాదేవి మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. పి. జయరాజు, వ్యాఖ్యాతగా వహించారు ఈ సందర్భముగా కళాశాలలోని అధ్యాపకులు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్రను గుర్తు చేస్తూ కుటుంబంలో తల్లిగా అక్కగా చెల్లెలుగా భార్యగా పురుషుని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జీ. రమణారెడ్డి, సయ్యద్ అన్వర్ సూపరిండెంట్, ఆర్. శ్రీధర్, కే. శ్యామ్, సిహెచ్. సందీప్, కే. యాదగిరి, బి. రాజేందర్, టీ. కనకయ్య, కే. ప్రవీణ్, ఎండి. సిరాజ్, ఎస్. భాస్కర్ తదితరులు పాలుపంచుకున్నారు. కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మహిళలకు ధైర్యాన్ని మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

నవతెలంగాణ - దౌల్తాబాద్: అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని సూరంపల్లి, గ్రామంలో బుధవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉప సర్పంచి బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బొల్లం స్వామి, శోషిత జన సభ నాయకులు సూరంపల్లి మహేందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళ దినం ఏర్పడటానికి ఎంతో చరిత్ర ఉన్నదన్నారు. కార్ల జెట్ కిన్ చేసిన పోరాట ఫలితమే అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయురాలు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యురాలు, అలాగే బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిందం నర్సింలు ,బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడు కేంబసరి మల్లేష్, బండి రాజు, బిమయ్యగారి శ్రీకాంత్ ,తొడంగి స్వామి,నవీన్, తైల కుమార్,జె స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు: మహిళల ఆర్థిక అభ్యున్నతికి రోటరీ తనవంతు కృషి చేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాపురెడ్డి అన్నారు. బుధవారం ములుగు మండలం తానేదార్ పల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అంతకుముందు అక్కడికి వచ్చిన మహిళలు అందరినీ శాలువాలతో సత్కరించారు. మహిళల హార్దిక ఎదుగుదల కోసం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి బట్టల కటింగ్, కుట్టడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం ముందుకు పయనిస్తుందని చెప్పారు. ప్రతి మహిళ ఆర్థిక ఉన్నతి సాధించాలనే లక్ష్యంతో రోటరీ పని చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ కరుణాకర్ రెడ్డి, గ్రామ వికాస్ యోజన చైర్మన్ చంటి, క్లబ్ కోశాధికారి నరసింహారెడ్డి, పూర్వ అధ్యక్షులు నరసింహారెడ్డి, జగదీశ్వర్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: మహిళలు విద్య, వైద్యం , క్రీడ, రాజకీయం తోపాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ లో ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని రన్ కార్యక్రమాన్ని చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. రన్ చేయడం వల్ల ఆరోగ్యం కాపాడుకోవడంతోపాటు డబ్బులను పొదుపు చేసుకోవచ్చున్నారు. అనంతరం రన్నింగ్ లో రాణించిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, సిఐ ఎర్రల్ల కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు బోడుమల్ల సంపత్, అమ్మిగల్ల రమేష్, చింతకింది శ్రీనివాస్ ,మున్సిపల్ కౌన్సిలర్లు పి భాగ్యరెడ్డి, బోజు రమాదేవి రవీందర్, వాళ్ల సుప్రజా, చిత్తారి పద్మ, భూక్యా స్వరూప, సుచిత్ర, ప్రత్యూష,భార్గవి,కవిత పి డి లు సత్య నారాయణ రెడ్డి, జంగపల్లి వెంకట నరసయ్య, బత్తుల మహేందర్, భూక్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం మహిళ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,కౌన్సిలర్లు బంగారయ్య,యాదగిరి లు శాలువాలు కప్పి సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు ఉన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన,ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం మహిళా ఎంపీటీసీలు,సర్పంచ్లు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వైస్ ఎంపీపీ అస్క రవి,ఎంపీడీవో భాస్కర శర్మ ఎంపీటీసీ ఎల్.రామ్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజమౌళి లు శాలువాలు కప్పి సన్మానించారు.ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,బిఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దౌల్తాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ హరీష్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక సర్పంచ్ శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళ కొత్త పథకాన్ని దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి పోచయ్య ప్రారంభించారు. ఈ పథకంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు ఉచిత చికిత్స చేయబడుతుందని తెలిపారు . కార్యక్రమాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ , ఇందుప్రియల్ వైద్యాధికారి అసలేష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రెండో వార్డ్ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు విద్య రంగంలో రానిస్తే సాధించనిది ఏదీ లేదని అన్నారు. పురుషులకు దీటుగా అన్ని రంగాలలో పాల్గొని రాణించాలన్నారు.

నవతెలంగాణ-సంగునూరు: భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నంగునూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తల్లి తెలంగాణ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గుడి కందుల పద్మ, సర్పంచ్ చౌడు చెర్ల మమతా జయపాల్ రెడ్డి ,ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మహిళ దినోత్సవం సందర్భంగా మర్కుక్ తహశీల్దారు బాగ్యరేఖను బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవక్త చారి, అత్మ కమిటి డైరెక్టర్ సంతోష్ రెడ్డి, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పుట్ట రామరాజు తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ టిచర్లను ఆశావ్కర్లకు, వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలేనని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆకాశమే హద్దుగా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడి ఆర్థికంగా ఎదగాలన్నారు. సమాజంలో మార్పు మహిళలతోనే సాధ్యమని చెప్పారు. మహిళలు సాధికారత సాధించాలని కోరారు. మహిళలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి సిద్దేశ్వర్, నాయకులు జయరాం, బాలకృష్ణ, మహిళ సంఘాల సభ్యులు తదితరులున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు బంగారయ్య, యాదగిరిలు శాలువాలు కప్పి సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,కౌన్సిలర్లు ఉన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అధ్యక్షతన, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళా ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వైస్ ఎంపీపీ అస్క రవి, ఎంపీడీవో భాస్కర శర్మ, ఎంపీటీసీ ఎల్.రామ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజమౌళిలు శాలువాలు కప్పి సన్మానించారు. ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, బీఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మానస సుభాష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీ ఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రవీంద్రావు, ఏపీవో పద్మ,పంచాయతీ కార్యదర్శులు శారద, కల్పన ,జ్యోతి, రాజమ్మ వనిత, ఎల్లయ్య, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాకేష్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నంగునూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తల్లి తెలంగాణ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గుడి కందుల పద్మ, సర్పంచ్ చౌడు చెర్ల మమతా జయపాల్ రెడ్డి ,ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో మట్టి మనిషి(మల్లయ్య) పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో సమాజ సేవ చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు, ఆశావ్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్, గ్రామ సర్పంచ్ భానుప్రకాష్ రావు , పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలేనని, ఆమె లేనిది సృష్టే లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆకాశమే హద్దుగా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఇంటికి వెలుగు జగతికి జ్యోతులు మహిళలని, మహిళల పై దాడులను సహించేది లేదన్నారు. సమాజంలో మార్పు మహిళలతోనే సాధ్యమని చెప్పారు. మహిళలు సాధికారత సాధించాలని కోరారు. మహిళలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్, మండలం ఎల్లుపల్లిలో బుధవారం సర్పంచ్ జయశ్రీ రమేష్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వేరువేరుగా బుధవారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మహిళల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ గంగరవేణి రవి, సివి రామన్ పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వైస్ చైర్మన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఇటికల శివ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని బుధవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. శివ మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. జంగపల్లి వెంకట నరసయ్యకో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ పాషా, చిట్టెంపల్లి మహేందర్ ఉన్నారు.

జామా మసీదులో షబ్బీ భారత్



నవతెలంగాణ-దుబ్బాక

మిలాద్-ఉన్-నబి పండుగను పురస్కరించుకొని దుబ్బాక పట్టణ కేంద్రంలోని జామా మసీదులో షబ్బీ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గౌసియా సూహానాను మస్జిద్ కమిటీ తరపున ప్రత్యేకంగా అభినందించారు. గతేడాది పదో తరగతిలో అత్యధిక మార్కుల్ని సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది మస్జిద్ కమిటీ తరపున విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్నామన్నారు. ముస్లిం మత పెద్దలు, జామా మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. పాఠశాల హెచ్.ఎంగా బి.రశ్మిత, ఎంఈఓగా కె.సాయిబాబు, డీఈవోగా ఎ. హిమలత, కలెక్టర్‌గా పి. అశ్విత ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు ఒక చక్కటి అనుభవాన్ని ఇచ్చేటువంటి కార్యక్రమంగా చెప్పుకోవచ్చున్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



- మానవత్వాన్ని చాటిన చిలుక గణేష్

నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగాయపల్లి తండాలో అగ్ని ప్రమాదంతో రెండు కుటుంబాల పూరి గుడిసెలు దగ్ధమైన సంఘటనను వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలను చూసి బుధవారం ముబారస్‌పూర్ గ్రామానికి చెందిన చిలక గణేష్ బాధిత కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. మానవత్వం ఉన్న ప్రతి వ్యక్తి నిర్వాసితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

పేద విద్యార్థినులకు మనం ఫౌండేషన్ అండ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామానికి చెందిన పూజిత, నిఖిత అనే విద్యార్థులు హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎం కోర్స్ చదువుతున్నారు. వారి తల్లి తండ్రులకు ఎటువంటి జీవనాధారం లేదు. వారి హాస్టల్ ఫీ కట్టడానికి ఇబ్బంది ఉందనే విషయం తెలిసి మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి తల్లి తండ్రులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు గొడుగు స్వామి, ఉపాధ్యక్షులు యాదగిరి, కోశాధికారి ఆంజనేయులు, సత్యనారాయణ చారి, టీటీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోమటి బండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.

రైలు కూత కూసేది ఎప్పుడో?

- సర్వం సిద్ధమైనా ప్రారంభానికి మోక్షం లేదు

నవతెలంగాణ -గజ్వేల్

'గజ్వేల్ పట్టణంలో రైల్వేస్టేషన్ సిద్ధమైన ప్రారంభానికి మోక్షం లేదు. రైలు కూత కూసేది ఎప్పుడో? పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాలు అవుతుంది. రైలు కూత వినిపించడం లేదు' అంటూ గజ్వేల్ ప్రజలు నిత్యం చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రం గజ్వేల్లో రైలు నడిపిస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ పూర్తిస్థాయిలో ఇంకా కాలేకపోయింది. దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు రైలు ట్రయల్ పూర్తి చేశారు. కేవలం ఎరువుల గూడ్స్ బండి మాత్రం గజ్వేల్ కి వచ్చి పోతుంది. ప్యాసింజర్ రైలు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు.



మెదక్ జిల్లా మనోహరాబాద్ నుండి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి వరకు రూ.1,161 కోట్ల వ్యయంతో 151.36 కిలోమీటర్ల పొడవున కొత్త రైలు మార్గాన్ని ఏర్పాటుకు 2020లో భూసేకరణ పూర్తిచేసి పనులు ప్రారంభించారు. మొదటి విడతగా మెదక్ జిల్లా మనోహరాబాద్ నుండి గజ్వేల్ మండలం కొడకండ్ల వరకు 43 కిలోమీటర్లు మేరా రైల్వే పనులు పూర్తి చేశారు. ఈ పనులు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న రైలు ప్రారంభించలేకపోయారు. రైల్వే లైన్ కూడా క్లియరెన్స్ ఇచ్చింది. ప్యాసింజర్ రైలు రాకపోవడంతో గజ్వేల్ ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. కొండపాక మండలం దుద్దెడ వరకు మరో 22 కిలోమీటర్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గోదారి జలాల పైప్ లైన్ ఉండటం వల్ల దీనికి ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ పనులు ముమ్మరంగా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైపోయింది. కుక్కునూరు పల్లి మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణం, బ్రాడ్ గేజ్ గ్రాండ్ నిర్మాణ పనులు పూర్తయితే రైలు వచ్చే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులు అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇప్పటికే సమీక్షలు ఏర్పాటు చేసి దక్షిణ మధ్య శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేయాలని సూచించారు. దుద్దెడవరకు పనులు పూర్తయితే రైలు వచ్చే అవకాశం ఉంటుందని అంతేకాకుండా సికింద్రాబాద్ వరకు రైల్వే శాఖ అధికారులు కూడా ప్యాసింజర్ పెరిగే అవకాశం ఉంటుందని శాఖ అధికారులు భావించిన తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా మే చివరి వారంలో రైలు ప్రారంభమై అవకాశం ఉంది.

రైలు రాకపోకలకు ఉపాధి అవకాశాలు

సిద్దిపేట నుండి వయా గజ్వేల్, మనోహరాబాద్ మీదుగా సికింద్రాబాద్ వరకు రైలు రాకపోకల కొనసాగిస్తే స్థానికంగా యువత తోపాటు కూలీలు సికింద్రాబాద్ వెళ్లి ఉపాధి కోసం వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకోవచ్చని భావిస్తున్నారు. ఈ మార్గంలో కార్మికులు, కర్షకులు, యువత నిత్యం



ప్రయాణించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా రైతులు పండించే పంటలు, ముఖ్యంగా కూరగాయల సాగు చేసే రైతులు ఇక్కడ దళారులకు విక్రయించకుండా నేరుగా సికింద్రాబాద్ మార్కెట్ కు తీసుకుపోయి విక్రయించుకుంటే కొంత వెసులుబాటు ఉంటుందని స్థానిక రైతులు భావిస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవడం వల్ల చాలామంది అడ్డ కూలీలు గజ్వేల్ కొచ్చి పనులు లేక తిరిగి వెళ్లిపోతున్నారు. అదే రైలు సౌకర్యం ఉంటే సికింద్రాబాద్ కు వెళ్లి ఉపాధి పొంది తిరిగి ఇంటికి చేరి కుటుంబ సభ్యులతో ఉండవచ్చని భావిస్తున్నారు. యువత సైతం ఆయా పరిశ్రమల పనిచేసి ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకోవచ్చని దీంతో కొంత ఉపాధి పొందవచ్చు భావిస్తున్నారు. అదేవిధంగా స్థానిక వ్యాపారులు సైతం ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ వ్యాపారం చేసుకుని తిరిగి వస్తున్న నేపథ్యంలో రైలు రాకపోకలు సాగిస్తే వ్యాపారం సైతం రైలు ప్రయాణం చేసే అవకాశం ఉంది. దీంతో రైల్వే శాఖ కూడా కొంత ఆదాయం ఉంటే తప్ప రైలు నడపలేని పరిస్థితి వస్తుంది. దీని దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట వరకు పనులు పూర్తయితే రైలు సౌకర్యం పూర్తిస్థాయిలో ప్రజలకు అందుతుంది.



హుస్నాబాద్ ఆర్టీసీ బస్సులను తరలించొద్దు

- బస్సును అడ్డుకున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ఇతర డిపోలకు బస్సులను తరలించొద్దని బుధవారం సీపీఐ నాయకులు హుస్నాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ఇతర డిపోలకు తరలిస్తున్న బస్సును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మాట్లాడుతూ హుస్నాబాద్ డిపోకు చెందిన బస్సును ఇతర డిపోకు తరలిస్తున్నారనే సమాచారంతో బస్సును అడ్డుకున్నామన్నారు. హుస్నాబాద్ డిపోకు చెందిన బస్సులను ఇతర డిపోలకు తరలించకుండా కాపాడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బస్సులను తరలిస్తున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్ డిపోను ఎత్తివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 80 బస్సులు ఉంటే, తెలంగాణ రాష్ట్రంలో 40 బస్సులు అయ్యాయని, అందులో 20 బస్సులు ప్రైవేట్ బస్సులే ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరీంనగర్, హుజురాబాద్ డిపో బస్సులను హుస్నాబాద్ ప్రాంతంలో నడిపిస్తే ప్రజలకు సౌకర్యాలు అందేవన్నారు. హుస్నాబాద్ డిపో బస్సులతోనే హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిపో బస్సులు తరలిస్తే ఎమ్మెల్యే సతీష్ కుమార్ నిర్లక్ష్య వైఖరేనన్నారు. బస్సులు తరలిస్తే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



పురుషులతో సమానంగా రాణించాలి

- ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య మహిళల కార్యక్రమ వాల్ పోస్టర్‌ను మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మందబాల్ రెడ్డి,బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ డా. శశిశ్రీ,డా.శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవక్త చారి,ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, నాయకులు మెర్సు శ్రీనివాస్ రెడ్డి,పాపోల్ల రాజు,బి.మల్లేశ్,ఎఎన్ఎమ్ లు,ఆశావర్కులు, తదితరులున్నారు.



మహిళా ప్రజా ప్రతినిధులేరి?

మహిళ దినోత్సవం సందర్భంగా యావత్తు ప్రపంచమంతా మహిళల ప్రజా ప్రతినిధులను, అధికారులను గౌరవిస్తూ, మహిళల కీర్తిని ప్రశంసిస్తూ, ఘనంగా సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన మర్కుక్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మర్కుక్ జెడ్పీటీసీ, మర్కుక్ ఎంపీటీసీలకు బదులుగా వారి స్థానాలలో పతులు హాజరు కావడం గమనార్హం.

ఎల్లారెడ్డిపేటలో ముగిసిన కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-తొగుట

ఎల్లారెడ్డిపేట లో కంటి వెలుగు కార్యక్రమం ముగి సిందని మండల వైద్యాధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా ఎల్లారెడ్డిపేట కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. గురువారం నుండి గణపూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం అవుతుందన్నారు. 9వ తేదీ నుంచి మొదలు కొని 8 రోజుల పాటు 20వ తేదీ వరకు గ్రామంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతుందన్నారు. అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవా లని సూచిం చారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాయికడి పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మహిళ సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని 610 మహిళా సంఘాలకు రుణాలపై వడ్డీ రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. మహిళలు ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పీటీసి విజయరామరాజు పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసీల్దార్ చరణ్ సింగ్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడమే మహిళలకు నిజమైన స్వేచ్ఛ

నవతెలంగాణ-సదాశివపేట



దేశంలోని స్త్రీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే వారికి నిజమైన స్వేచ్ఛ లభించినట్టు అని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద తెలిపారు. సీపీఐ కార్యాల యంలో అంతర్జా తీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆచరణలో వచ్చే సరికి ఏ పార్టీ కూడా మహిళలకు సమానహక్కులు అమలు చేయ డం లేద న్నారు. ఈ దేశంలో 33 శాతం రిజర్వేషన్ కలగానే మిగిలిపో యిందన్నారు. సమాన హక్కుల కోసం మహిళలు చేసిన పోరాట రోజునే నేడు మహిళా దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు.హక్కుల సాధ న కోసం స్త్రీలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాధిక, మనిషా, ఎల్లమ్మ పుల్లమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హెూలీ పండుగ



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీలోని మై హెూమ్ విల్లాలో బుధవారం హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్దా తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎప్పుడూ బిజీగా ఉండే విల్లాలో హెూలీ పండుగ రోజు అందరూ ఒకచోటకు చేరి గంటల తరబడి హెూలీ పండుగలో పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని కాలనీవాసులు, పిఎసిఎస్ చైర్మెన్ బుచ్చిరెడ్డి తెలిపారు.

మార్వెల్లిలో నేటి నుంచి కంటి వెలుగు

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మర్వెల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నేటి(గురువారం) నుంచి ప్రారంభం కానున్నట్టు ఎంపీడీఓ జగదీశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ఈ నెల 23 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జోగిపేట పట్టణ కురుమ సంఘం అధ్యక్షునిగా శంకర్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట కురుమ సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బీర్ల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం కురుమ సంఘం సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కే. ఆర్. మల్లయ్య, అధ్యక్షులుగా బీర్ల శంకర్, ఉపా ధ్యక్షులుగా కడల విట్టల్, కార్యదర్శిగా గొల్ల శరత్ బాబు, కోశాధికారిగా కే. ఆర్. రమేష్, కార్యవర్గ సభ్యులుగా ఆర్. శ్రీశైలం, కే.ఆర్. ప్రభు, ఆర్. శివకృష్ణ, ఆర్.మల్లేశం, కే.రాములు, బి.దుర్గమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ పట్టణంలో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

నేడు హుస్సెలీలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామీణ ప్రాంత యువకుల కోసం నేడు హుస్సేలీలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని నిర్వాహకులు బబ్లు, దశరథ్, రజిని చెప్పారు. ఆసక్తి ఉన్న యువకులకు ఈ టోర్నమెంట్ చక్కటి అవకాశమని.. ఆధార్ కార్డు తీసుకువచ్చి పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. గెలిచిన జట్టుకు విన్నర్ ప్రైజ్‌గా రూ.30,000నగదు, రన్నర్‌కు రూ.15000 నగదు అందజేయునట్టు తెలిపారు.

పేదల ఆరోగ్యం కోసమే కంటి వెలుగు



నవతెలంగాణ-న్యాల్‌కల్

పేదలు కంటిచూపుతో ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని బసంత్‌పూర్ సర్పంచ్ శ్యామల సంజీవ్ అన్నారు. గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతున్నదన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షలే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, కంటి వెలుగు డాక్టర్ శ్రీదేవి, శ్యామల, గ్రామస్తులు జగనాథ్ స్వామి, అంగన్వాడి, ఆశ వర్కర్లు, వార్డ్ మెంబర్లు, ప్రజలు ఉన్నారు.

మాధవానంద సరస్వతి స్వామికి పాదపూజ



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక శ్రీసంగమేశ్వర మందిరంలో ఆలయ పూజారి జి. మోహన్ రావు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామికి బుధవారం ఆలయంలో పాదపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలో శివలింగానికి స్వామివారు అభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాధవనంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, వటువు ఈశాన్ సాయి ఉపనయనం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. నారాయణరావు, ఆలయ భక్త బృందం కౌన్సిలర్ ఆకుల శివ కుమార, మారేపల్లి శివకుమార్. ముంగి మల్లేశం, సుధాకర్, ప్రభు, రచన స్వామి, పరమేశ్వర్, సుబ్రహ్మణ్యం, మణికంఠ, భరత్, నాగు, ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎల్టి లోన్ల ద్వారా రూ.28.50 లక్షలు మంజూరు

రంగంపేట సహకార సంఘం చైర్మన్ రమేష్ కుమార్



నవతెలంగాణ-కొల్చారం

రంగంపేట సహకార సంఘం ద్వారా రైతులకు ఎల్టీలోన్ల కింద రూ.28.50 లక్షలు మంజూరు చేశామని రంగంపేట సహకార సంఘం చైర్మన్ అరిగే రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పైతర, తుక్కాపూర్, రంగంపేట గ్రామాలకు చెందిన ఆరు మంది రైతులకు మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ రంగంపేట సహకార సంఘం ద్వారా ఎంతోమంది రైతులకు లోన్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకుంటున్నామని తెలిపారు. రైతులు లోన్లు తీసుకోవడమే కాకుండా సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్, సిబ్బంది బీరప్ప తదితరులు ఉన్నారు.

తెల్లాపూర్‌లో ఇష్టానుసారంగా పరిపాలన

- ప్రయివేటు వెంచర్లకు అనుకూలంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు
- చెరువులు, కుంటలు, నాళాలు మార్చేస్తున్నారు
- కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించకుండానే నిధుల కేటాయింపా?
- కౌన్సిలర్ భరత్ ఆగ్రహం



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా నాయకులు, అధికారులు పరిపా లన సాగిస్తున్నారని కౌన్సిలర్ భరత్ ఆరోపించారు. మున్సిపాలిటీ కార్యాల యంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. తెల్లాపూర్ మున్సిపాల్టీ అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. ఎక్కడ చూసినా ప్రైవేట్ వెంచర్లకు వత్తాసు పలుకుతూ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. అసలైన చెరువులు, కుంటల, నాలాలకు బదులుగా మరొకచోట నుంచి నాళాలు ఉన్నాయని సృష్టిస్తూ అక్కడ పనులు చేయబడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ వెంచర్లకు అనుకూలంగా ఈ విధంగా నాళాల మార్పులు చేపడితే రాబోయే రోజుల్లో జ్యోతిరావు పూలే కాలనీ మొత్తం జలమలమయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలు జరుపకుండానే, చర్చించకుండానే నిధుల కేటాయింపులు చేస్తున్నారని.. ఇది ఎంతవరకు సమంజసమన్నారు. తెల్లాపూర్ చైర్మెన్ ఇంటి కోసం నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు వెడల్పు చేస్తున్నా. కమిషనర్ వీటిని చూస్తూ చర్యలు తీసుకోకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అధికార పార్టీ నాయకులకు వారికి సంబంధించిన వెంచర్లకు అధికారులు సైతం నిబంధనలను బేఖాతరు చేస్తూ పేద ప్రజలకు కావాల్సిన వసతులు కల్పించడంలో విఫలం అవుతున్నారన్నారు. చెరువులు కుంటలు కలుషితం అవుతున్నాయని ఎన్నిసార్లు విన్నవించినా వీటిపై అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే అధికారుల కార్యాలయం ముందు ధర్నా చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వెంటనే చైర్మన్ మరి యు అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ తెల్లా పూర్ అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో వారిని నిలదీస్తూ ప్రజల ముందు నిలబెడతామన్నారు.

దళితుల స్మశాన వాటికను కాపాడుకుందాం



నవతెలగాణ-మనూర్

నాగల్‌గిద్ద మండల పరిధిలోని పుసల్‌పాడ్ గ్రామంలో గల దళితుల స్మశాన వాటికను కాపాడుకుందాం అని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు యస్.గణపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 44లో దళితుల సమాధులు ఉన్నాయని.. అయితే కొంతమంది అగ్రవర్ణ పెత్తందార్లు ఆ భూమి తమదంటూ కొంతకాలంగా దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దళితులు చనిపోతే శవాలను పూడ్చిపెట్టనీయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగిల్‌గిద్ద తహసీల్దార్ కిషన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. విచారణ చేపట్టని యెడల దళితులతో కూడుకట్టుకొని తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కేవీఎస్ నాయకులు రాజు, జలంధర్, గ్రామ ఓంకార్, శిరోమణి, రాజు, బసప్ప, వైజనాథ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ మండల పరిధిలోని పోట్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజు కుమార్ సోదరుడు పొట్టిపల్లి ఉపసర్పంచ్ నూతన గృహ ప్రవేశ మరియు పిల్లల నూతన వస్త్రాదరణ కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిర్గా పూర్ జడ్పీటిసి రాఘవరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సా యిలు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని చిన్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. జీ నర్సింలు, ఎంపీటీసీ పుండ్లిక్, అంబేడ్కర్ యువజన అధ్యక్షుడు బాబు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రమేష్, మండల యూత్ అధ్యక్షుడు రాజాగౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు నర్సగౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షుడు నారాయణ నాయక్, బాలయ్య ప్రచార కమిటీ అధ్యక్షుడు సంజీవ్, ఉపసర్పంచ్ రాజు, తుకారాం పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలివ్వాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా సిఐటి ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు బృందం స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులు లక్ష్మీకాంత్ రెడ్డికి బుధవారం ఓ మెమోరండం అందజేశారు. అంతకుముందు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి వేతనాలకు సంబంధించిన సమస్య, ఇతరత్రా అంశాలపై ఆయన చర్చించారు. కార్మికులకు సకాలంలో జీతాలు అందేలా చూడాలని ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా నాగేశ్వరావు కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి
మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య ఆసుపత్రులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ ఆసుపత్రిని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. అనంతరం బాయ్ కాడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మహిళ సంఘాలకు రుణాలపై వడ్డీ రాయితీల చెక్కులను పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆయా శాఖలో పనిచేస్తున్న మహిళలకు జిల్లా కలెక్టర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ ఇతర ప్రజాప్రతినిధులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా మహిళా వైద్యులే చికిత్సలు అందజేస్తారని వివరించారు. ఈ విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రవిప్రసాద్ ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెడ్పిటిసి విజయరామరాజు, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తహసీల్దార్ చరణ్ సింగ్ , మండల వైద్యాధికారి వికాస్ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్ దత్తు సర్పంచులు కుంట్ల రాములు అనంతరావు, ప్రకాష్, ఆ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం మహిళా హక్కు

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సంగారెడ్డిలో చదువుల తల్లి, మహిళోద్ధరణ కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, బాలల పరిరక్షణ సమితి (బిపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షురాలు శృతి గౌడ్‌లు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకూ దేశవ్యాప్తంగా మహిళలపై హింస పెరుగుతున్నదన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళల పట్ల నేటికీ వివక్ష, చులకన భావం నెలకొని ఉందన్నారు. మహిళలు ఎంతో ధైర్యంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కానీ సమాజంలో నేటికీ మహిళలపై హింస, దాడులు, లైంగికదాడులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గృహహింస, వరకట్నం దురాచారాలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళలు హక్కుల సాధన, 33 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకురాలు లక్ష్మి, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యుడు దాస్, బాలల పరిరక్షణ సమితి శృతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాకు మిషన్ భగీరథ నీరు రావట్లే..



నవతెలంగాణ-ఝరాసంగం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పీహెచ్‌సిలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లతో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సర్పంచ్‌లతో చర్చించారు. ఈ నేపథ్యంలో వనంపల్లి, గ్రామంలో ఇప్పటికే మూడు బోరుబావిలు వేసినప్పటికీ చుక్క నీరు రాలేదని.. మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదని.. సర్పంచులు చిన్న సంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే క్రిష్ణపూర్ గ్రామ సర్పంచ్ అమర్జిత్ కొన్ని సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు అందడం లేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇదే కోవాలో గినియార్‌పల్లిలో కూడా నీటి సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారితో ఫోన్ లో మాట్లాడి రెండు రోజులలో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అంతకు ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీర్లపల్లి పశు వైద్య అధికారి శోభారాణి కి ఎమ్మెల్యే శాలువా, పూలమాలతో సన్మానించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్‌సాగర్ చెరువులో బుధవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యానం 3.00 గంటల సమయంలో మహబూబ్ సాగర్ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం తేలియాడుతున్నట్టు సమాచారం రాగా.. పోలీసులు ఘటనా స్థలాన్ని వెళ్లి పరిశీలించారు. మృతుడి వయస్సు అందాద 40-45 ఏండ్లు ఉంటుందని.. అతడు తెలుపు బనియన్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతుడు హిందువు కావొచ్చని.. పూర్తిగా ఉబ్బిపోవడం వలన మొహం గుర్తుపట్టలేకుండా ఉన్నదన్నారు. మొహమ్మద్ జాహీరుద్దిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని.. ఎవరికైనా మృతుడి సమాచారం తెలిస్తే.. సంగారెడ్డి పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 08455-276333ను సంప్రదించాలని సీఐ తెలిపారు.

మహిళా సంఘాల సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని ఆయా గ్రామాల గ్రామ సంఘం అధ్యక్షులకు, సీసీలకు మరియు వీవోఏలకు వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2023-24 అండ్ బీడీపీ అంశాల అవగహన మరియు శిక్షణా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ గ్రామ సంఘంలో చేపట్టాల్సిన శిక్షణలు, సాధించాల్సిన లక్ష్యాలపై ప్రణాళిక తయారు చేసి శిక్షణా క్యాలెండర్ రూపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు యస్. శివలక్ష్మి, బి.అరుణ, యండి. ఫర్జానా ప్రతి గ్రామ సంఘం నుండి ప్రతినిధులు, ఏపియం టి.సరిత, సిసిలు, అకౌంటెంట్ కవిత, విఓఏలు జిల్లా నుండి ఐబీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రవీందర్, సీబీఓ ఆడిటర్లు దాసుబాబు,లింగమూర్తి,పోచయ్య, బాల్ రాజ్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ ఆర్థిక సాయం

ఒకే రోజు ఆరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలిచిన జెడ్పీటీసీ

నవ తెలంగాణ నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని పలు గ్రామంలో బుధవారం 6 బాధిత కుటుంబాలను జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన జరుపుల పద్మ కు ప్రమాదం జరగగా ఆమెను జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి ఆమె ఆస్పత్రి ఖర్చులో నిమిత్తం ఐదువేలు ఆర్థిక సాయం. అదే గ్రామానికి చెందిన కుందనపల్లి బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పౌర్య తండా కు చెందిన పాతులోతు చంప్లి అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి జడ్పిటిసి పబ్బం మహేష్ గుప్తా 5 వేల ఆర్థిక సాయం అందజేశారు .చండీ గ్రామానికి చెందిన గూడెపు సుశీల గుండె పోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన నిరుపేదలైన నరసమ్మ .పోశయ్య ను పరామర్శించి ఒక్కొక్కరికి 5000 చొప్పున జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం అందజేశారు. ఒకే రోజు ఆరు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి మహేష్ గుప్తా రాష్ట్రంలోనే జడ్పిటిసి లకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు ,బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ,, సర్పంచ్ లు బాబురావు ,చిన్న నాయక్, నాయకులు బిక్షపతి గౌడ్, భాస్కర్ నాయక్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలు సంబురాలు చేసుకున్నారు. రేగులపల్లిలో బాలవికాస ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై మహిళలు మానహారం నిర్వహించారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, అయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ రాజు అద్వర్యంలో..

దాచారంలో ఎంపీటీసీ కొలిపాక రాజు అద్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ కవిత, వైద్యగ్రామ పంచాయతీ, అంగన్వాడీ, ఆశా,మహిళ సంఘాల సభ్యులను ఎంపీటీసీ రాజు శాలువా కప్పి సన్మానించారు.

మిరుదొడ్డిలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మహిళ ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ సాయిలు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల సాయిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్ శ్రీనివాస్, మహిళ సర్పంచులు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.


ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో గౌడ కులస్తులకు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు చిలుక గణేష్ ఇన్సూరెన్స్ బాండ్లను అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజవర్గంలోని కొలుగూరు, మాదిరిగానే దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్, ఉప్పరపల్లి, కోనాపూర్, సూరంపల్లి తదితర గ్రామాల గౌడ కులస్తులకు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చక్రధర్ గౌడ్ గౌడ కులస్తులకు ఇన్సూరెన్స్‌లు చేసి బాండ్లను అందజేసి ఆదుకుంటున్నారన్నారు. ఏ ప్రభుత్వాలు గౌడ కులస్తులను ఆదుకోలేదని చక్రధర్ గౌడ్ గౌడ కులస్తులను ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు.

మెదక్‌లో హెూలీ సంబరాలు



నవతెలంగాణ-మెదక్ టౌన్ : జిల్లా కేంద్రమైన పట్టణంలోని వాడవాడలో హెూలీ రంగులతో చిన్న పెద్ద తేడా లేకుండా సంబరాలు చేసుకున్నారు. మెదక్ పట్టణంలోని 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయలు కాలనీ వాసులతో సంబరాలు జరుపుకున్నారు. యువకుల కేరింతలు చిన్నారులు నృత్యాలు ఆడ, మగ తేడ లేకుండా రంగులు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు వార్డు ప్రజలకు మిత్రులకు శ్రేయభిలాషలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

సీతారామ విగ్రహ ప్రతిష్ఠాపనకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ- గజ్వేల్

సీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన ఈ నెల 11, 12, 13 తేదీల్లో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు గజ్వేల్ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. బుధవారం హైదరాబాదులో మంత్రి నివాసంలో కలిసి ఈ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ జిల్లా ఎస్పీ శ్వేత, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డిలకు స్థానిక ప్రజాప్రతినిధులకు పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సంతోష్, శశిధర్, రమేష్ గౌడ్, శ్రీధర్, బిక్షపతి ఉన్నారు.

ముస్తాబైన పెద్దమ్మ దేవాలయం



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో మార్చి 9న పెద్దమ్మ పెదరాజుల కళ్యాణం కోసం ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు. అదే మాదిరిగా భక్తులకు త్రాగునీరు మొదలగు కార్యక్రమాలను ఆలయ కమిటీ సిబ్బంది వేగవంతంగా పూర్తి చేశారు. ఈ వేడుకలు గణపతి పూజతో ప్రారంభం కానున్నది. ఈనెల 11వ తేదీ వరకు పెద్దమ్మ తల్లి పెదరాజుల కళ్యాణం జరుగుతుంది. మూడు రోజులపాటు వచ్చే భక్తుల కోసం అన్నదాన ంతో పాటు మిగతా ఏర్పాట్లు ఆలయ కమిటీ చేయడం జరిగింది.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుని జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ముదిరాజ్ సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంగారి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం కొల్చారంలో ఘనంగా జరిగాయి. ముందుగా కొల్చారం జర్నలిస్టులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సంతోష్ కుమార్‌కు స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించారు. అంతకుముందు బీఆర్ఎస్ మండల నాయకులు గజమాలతో ఎమ్మెల్యే మదన్ రెడ్డితోపాటు సంతోష్ కుమార్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్న గారి శేఖర్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కొడుపాకలో మండల స్థాయి క్రీడలు

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో ఈ నెల 11, 12 వ తేదీలలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు, కొడుపాక స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా కబడి, వాలీబాల్, డ్యాన్స్ కాంపిటీషన్ పోటీలు నిర్వహిస్తామన్నారు. వాలీబాల్ కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.8 వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి రూ.3 వేల చొప్పున ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇక డ్యాన్స్ మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు భోజన వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మిగతా వివరాలకు 9491680520, 960 352 0986 నెంబర్లను సంప్రదించాల్సిందిగా వారు సూచించారు.

మహిళ ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య మహిళ

జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

నవతెలంగాణ-చిన్నకోడూరు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకంను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్య రెడ్డిలు ప్రారంభించారు. మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావులు ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్య మహిళ పథకంలో ప్రతి మంగళవారం 8 రకాల వైద్య సేవలు మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో నేడు 13 సెంటర్లలో ఈ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు అనారోగ్య సమస్యలు ఉంటే తప్పకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళ ఆరోగ్య పథకం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీశ్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్యాధికారి కాశీనాథం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డీ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, రైతు సమన్వయ జిల్లా సభ్యులు వెంకటేశం, ఎంపిటీసి పానుగంటి శారద రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్, వైద్యాధికారి సరిత, సిహెచ్ఓ సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె.వెంకటాపూర్ గ్రామంలో పలు రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఈఓలను వ్యవసాయ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు ఉధృతి అధికంగా ఉందని, దీని నివారణకు ఎకరాకి ట్రైసైక్లోజోల్120గ్రా లేదా ఐసోప్రోథయోలిన్ 350ఎం ఎల్ పిచికారి చేయాలన్నారు. యూరియా వేయడం తగ్గించడం వలన ఈ తెగులు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్, ఏఈఓలు శ్రీలత, కావేరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు

శివంపేట ప్రాథమిక కేంద్రంలో
ఆరోగ్య మహిళా క్లినిక్ ప్రారంభం
మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు .బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళ క్లినిక్ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు మాట్లాడుతూ మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళా క్లినిక్ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు 8 రకాల డయగ్నిస్టిక్. క్యాన్సర్ స్కినింగ్. సూక్ష్మ పోషక లోపాలు. మూత్రణాల ఇన్ఫెక్షన్లు. కుటుంబ నియంత్రణ రుతుస్రావ సమస్యల నివారణ .మెనోపాజ్ నివారణ .లైంగిక వ్యాధుల నివారణ. శరీర బరువు నివారణ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన



వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయనిర్మల ,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి ,శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఇన్చార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి, శివంపేట ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, డాక్టర్లు సాయి సౌమ్య ,సంధ్య,. పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవ తెలంగాణ మెదక్ టౌన్

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని, భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లోనే మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీయూఎస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని సంస్కృతి సంప్రదాయాల వల్లనే స్త్రీకి ప్రముఖ స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, డిఈఓ రాధాకిషన్, ఎంఈఓ నీలకంఠం, టీపీయూఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రేపు తెలంగాణ బచావో సదస్సు



నవ తెలంగాణ-గజ్వేల్

ఈ నెల 10వ తేదీ హైదరాబాద్‌లో వి ఎస్ టి గార్డెన్‌లో తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని టీజేసి సిద్దిపేట జిల్లా కో- కన్వీనర్ నీరుడి స్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు అయినా నీళ్లు, నిధులు, నియామకాలు, కెసిఆర్ ప్రభుత్వం మర్చిపోయిందని తెలంగాణ రాష్ట్రం కోసం ముందుండి కొట్లాడిన వాళ్లను మరిచిపోయిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1200 మంది అమరవీరుల కుటుంబాలను ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తెలంగాణ కోసం కొట్లాడినటువంటి వారిత్యాగాలను మరిచిడని నాటి తెలంగాణ ఉద్యమ జేఏసీ చైర్మన్ సకల జనులను సబ్బండ వర్గాలను ఏకతాటిపై నడిపించినటువంటి ఉద్యమాధినేత ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పోచారం డ్యామ్‌లో జారిపడి యువకుడు మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

ప్రమాదవశాత్తు మూడు రోజుల క్రితం పోచారం డ్యాంలో జారిపడిన వ్యక్తి బుధవారం మృతి చెందాడు. హవేలీ ఘనాపూర్ ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరేష్ (25) మృతి చెందాడు. పోచారం డ్యాంలో మూడు రోజుల నుంచి వెతకగా బుధవారం శవం కనిపించగా బంధువులను కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. పోచారం డ్యామ్ వద్దకు వెళ్లి మృతుని దుస్తులు డ్యాం వద్ద కనిపించాయి. మృతుని తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు.

పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య





నవతెలంగాణ పెద్దశెంకరంపేట

పాత కక్షలతో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన బుధవారం రాత్రి పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామ శివారులో వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బద్దారం గ్రామానికి చెందిన గాజు రవీందర్ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య సుజాత కొడుకు కూతురు ఉన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటకు వచ్చిన రవీందర్ రాత్రి ఆటోలో స్వగ్రామానికి బద్దారం గ్రామస్తులతో కలిసి వెళుతున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు మల్కాపూర్ గ్రామ శివారులో కాపు కాచి రవీందర్‌పై దాడికి పాలుపడ్డారు. అతని వెంట ఉన్న గ్రామస్తులు అక్కడి నుంచి పారిపోయారు. రవీందర్‌ను గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేసి హత మార్చారు. మృతదేహాన్ని బద్దారం వెళ్లే రహదారి పక్కన పదేశారు. సమాచారం అందుకున్న అల్లదుర్గ్ సి ఐ జార్జ్, పేట ఎస్ ఐ బాలరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

అప్పనపల్లిలో ఘనంగా మహంకాళి వార్షికోత్సవం



నవ తెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలోని అప్పనపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయం నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నెల 6 న ప్రారంభమైన వేడుకలు రేపటి వరకు కొనసాగుతాయని రెడ్డి సంఘం అధ్యక్షులు చిలుకోటి యాదవ్ రెడ్డి, తాళం హనుమంత రెడ్డి,పర్స కనకారెడ్డి,దమ్మ బాపురెడ్డి, కొండి సత్తిరెడ్డి, చర్లపల్లి బాల్ రెడ్డి, చిలుకోటి రవీందర్ రెడ్డి తెలిపారు. మహంకాళి దేవికి బోనాలు, పెదపట్నం, కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు రెడ్డి సంఘం సభ్యులు చెప్పారు. గూడ రాజిరెడ్డి, కొండి తిరుపతిరెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారాన్నారు. రెడ్డి సంఘం సభ్యులు చిల్కోటి రాజు రెడ్డి, చిల్కోటి రామ్ రెడ్డి,రమేష్ రెడ్డి,కుమ్మరి, చిన్న రాజిరెడ్డి పలువురున్నారు.

మహిళ గౌరవంగా జీవించాలి



నవ తెలంగాణ - గజ్వేల్

మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణిస్తూ విద్య, వైద్య, ఉద్యోగ రంగాలలో ప్రతిభను కనబరుస్తూ ముందుకెళ్లాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని టీవైఆర్ ఫంక్షన్ హాల్లో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కరోనా సమయంలో వైద్య రంగంలో విశేష సేవలందించిన ఆశా వర్కర్లు రాసమల్ల అరుందతి, పిట్ల లావణ్య, ఆదర్శ మహిళ రైతు కాశమైన శ్యామల, ఉపాధి హామీ కూలీ చింతకింది సుగుణను సన్మానించారు. కార్యక్రమంలో విశ్వజన కళామండలి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మాచపురం బాలనర్సయ్య,డిబిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణు,సామాజిక కర్యకర్త సాదక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మర్పడగలో రెడ్డి సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలో బుధవారం రెడ్డి సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మంత్రి హరీశ్‌రావు మంజూరు చేసిన రూ.20 లక్షలతో నిర్మించనున్న భవన నిర్మాణానికి దేవి ఉపాసకులు హరినాధ శర్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం



నవ తెలంగాణ కొండపాక

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామపంచాయతీ పరిధిలోని కాకుల గడ్డకు చెందిన పుట్ట శివకుమార్ కు మంజూరైన రూ 20 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దేశంలోనే తెలంగాణ పథకాలు ఆదర్శం

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ రాయపోల్



సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఇతర రాష్ట్రాల నుండి అధికారుల బృందాలు ప్రజా ప్రతినిధుల బృందాలు రాష్ట్రానికి వచ్చి అభివృద్ధి పథకాలను పరిశీలించి వారి రాష్ట్రాలలో అమలు చేస్తున్నారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు నివేదిక రూపంలో గత మూడు నెలలుగా జరిగిన అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వడ్డేపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి రామాయంపేట కెనాల్ ద్వారా ఇటీవలనే జిల్లా మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నీటిని విడుదల చేశారని, మన మండలంలోని మన గ్రామాలను కూడా మీరు వెళున్నా మన చెరువులు నిండక వరి పంటలు ఎండిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. వీరనగర్ బ్రిడ్జి కింద మట్టి తీసివేస్తే సుమారు 8 గ్రామాల చెరువులు కాలువలు అవసరం లేకుండానే నింపవచ్చన్నారు. దీని ద్వారా ఎండిపోయే వరి పంటలకు సాగునీరు అందించవచ్చున్నారు. కాల్వల కోసం భూములు కోల్పోయి నష్టపోయింది మన రైతులు అయితే, నీళ్ల రాకుండా నష్ట పోతుంది కూడా మన రైతులేన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కలుగజేసుకొని సమస్యను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తాను. కాలువలు అవసరం లేకుండానే నీరు అందించే అవకాశం ఉండి రైతుల పంటలు ఎండిపోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతున్న బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులు చేపడితే మార్చ్ 31 వరకే ఆర్థిక సంవత్సరం పూర్తి అవుతుంది.తమ సర్పంచ్ పదవి కాలం పూర్తియిన బిల్లులు రాని పరిస్థితి నెలకొంది. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలన్నారు. గతంలో గ్రామాలలోకి వయా బస్సులు వచ్చాయి. ఇప్పుడు రాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆ బస్సులను పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ముంగిస్ పల్లి సర్పంచ్ స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం దాదాపు పూర్తికావచ్చిందని మరికొన్ని నిధులు కేటాయిస్తే పూర్తి నిర్మాణం అవుతుందని, ఆ భవనానికి నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు గుజరాత్, కేరళ, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలను అభివృద్ధికి ఆదర్శంగా తీసుకుని పథకాలు చేపట్టే పరిస్థితి ఉండేదని, నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి అధికార బృందాలు వచ్చి ప్రశంసించడంతోపాటు వారి రాష్ట్రాలలో అమలుపరుస్తామని చెప్పడం కెసిఆర్ పరిపాలనకు నిదర్శనం అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రి సామాన్య ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మా రాష్ట్రలలో కూడా అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతంలో కేవలం వరంగల్, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రిలో మాత్రమే డయాలసిస్ కేంద్రాలు ఉండేవని నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు విశేష కృషితో 104 డయాలసిస్ కేంద్రాలు ఏర్పరచుకోవడం తెలంగాణ సాధించిన ప్రగతి అన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులకు ఘనంగా సన్మానం చేసి మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీడీవో మున్నయ్య, కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అందుబాటులో వైద్య సేవలు

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన గడా అధికారి

నవతెలంగాణ-వర్గల్



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ దినోత్సవ సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడా అధికారి ముత్యం రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆరోగ్య మహిళ కార్యమాన్ని మాహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండల వైద్య అధికారిని డాక్టర్ హరిత మాట్లాడుతూ. మహిళలు ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడమే ఈ కార్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. మహిళలకు అందించే వైద్య సేవలు 1. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర పరీక్షలు, 2. ఓరల్, సర్వైకాల్ , రొమ్ము కాన్సర్ స్క్రీనింగ్, 3. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపం, విటమిన్ డి పరీక్ష, 4. మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ ఫ్లమెంటరీ వ్యాధులు పరీక్షలు, 5. మోనోపాస్ కి సంబందించిన పరీక్షలు, 6. నెలసరి సమస్యపై పరీక్షలు, సంతాన సమస్యలపై పరీక్షలు, 7. సెక్స్ సంబంధిత అంటు వ్యాధులు, పరీక్షల అవగాహన, 8. బరువు నియంత్రణ, యోగ,వ్యాయమం పై అవగాహన. 8 రకాల సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీపీ జాలిగామ లత రమేష్ గౌడ్, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, వర్గల్ గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఎంపిడిఓ మేరీ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భూమి పూజ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ గాజుల రమేష్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి ఎల్లయ్య శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథిగా ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు హాజరై మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, ఎంపీటీసీ జాగిరి కుమారస్వామి, మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బండారి శ్రీశైలం, ఉప సర్పంచ్ నముకు ధర్మయ్య, పాలకవర్గ సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవి, ఈగ మల్లయ్య, ఇట్టవెని కొమురయ్య, కొనవేని రాజు, బండారి రమేష్, బండారి నరేష్, చిట్యాల శంకరయ్య, సంపంగి రామచంద్రం, వెంకన్న, గాజుల మల్లయ్య, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి దేవాలయ మహోత్సవాలు

నవతెలంగాణ కొండపాక



కుకునూరు పల్లి మండలం లకుడారం శివారులోని కొలోని వంపు గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయ మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పలువురు దర్శించుకుని పూజలు చేశారు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, టిఆర్ఎస్ కొండపాక , గజ్వేల్, మార్కుక్ మండల అధ్యక్షలు నూనె కుమార్, బెండే మధు, యాదగిరి, సర్పంచులు చంద్రమోహన్ రెడ్డి,మహిపాల్ శ్రీకాంత్ రెడ్డి , కందూరి ఐలయ్య వార్డు మెంబర్ స్వామి ముదిరాజ్ సంగం సభ్యులు కంకణాల కిష్టయ్య, లస్కర్ శ్రీనివాస్, తోడేటి కనకయ్య, డాక్టర్ నర్సింలు, తోడేటి శ్రీనివాస్ , ఇస్తారి కంకణాల నరసయ్య , భూమయ్య పాల్గొన్నారు

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఆరోగ్యం-ఇంటింటా సౌభాగ్యం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావ్, ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తీగల మంజుల, ఎంపీటీసీ రామవవరం మాధవి, ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్‌లతో కలిసి మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మహిళ ఆరోగ్యం కోసం చేపట్టిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆర్సీఆర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం సిబ్బంది, మహిళ ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డీఐఓ సాయి రాం ,హెచ్ ఈ సత్యనారాయణ,ఆస్పత్రి వైద్యాధికారి భార్గవి, ఎంపీ హెచ్.ఈ ఓ దయాకర్,హెల్త్ సూపర్వైజర్ చైతన్య, శోభారాణి, ఎల్టీ రఘు, ఆశలు సిబ్బంది తదితరులు ఉన్నారు.